విలేకరులు కావలెను
చట్టం మీ చుట్టం జాతీయ తెలుగు దిన పత్రిక
ప్రతి క్షణం ప్రజల పక్షం నిలబడే
చట్టం మీ చుట్టం దినపత్రికకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ రాష్టాలలోని అన్ని జిల్లాల
వ్యాప్తంగా విలేకరులు కావలెను.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
9581419999

చట్టం మీ చుట్టం
జాతీయ తెలుగు దిన పత్రిక

## సోషల్ మీడియా పోస్టింగ్‌లపై హైకోర్టు ఆగ్రహం

**పోలీసులు కఠినంగా ఉంటే ఇలా జరిగేది కాదని వ్యాఖ్య**

**అమరావతి,ఏప్రిల్ 9 ( చట్టం న్యూస్ ):** సామాజిక మాధ్యమాల పోస్టింగ్‌లపై ఏపీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. 2029లో మీరు చేసే విధ్వంసం కోసం ఎదురు చూస్తున్నట్లు ప్లెక్సీలు పెడతారా? అంటూ ఘాటుగా ప్రశ్నించింది. ఇలాంటి ప్లెక్సీలు ఏర్పాటు చేశారంటే ఎంత ధైర్యం ఉండాలని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎవరిని విధ్వంసం చేస్తారు.. రాష్టాన్నా? రాష్ట్ర ప్రజలనా? అని ప్రశ్నించింది. సీఎంను అవమానించడ మంటే 5 కోట్ల ఆంధ్రులను అవమానించడం కాదా? వ్యక్తిగతంగా, కుటుంబ సభ్యులను అవమానించేలా మాట్లాడుతారా? అవమానించేలా మాట్లాడే హక్కు, పోస్టులు పెట్టే అధికారం ఎవరిచ్చారు అన ఇప్రశ్నించింది. వ్యక్తిగత ప్రతిష్ఠను దెబ్బతీసే హక్కు ఎవరికీ లేదు. పోలీసులు కఠిన చర్యలు తీసుకుని ఉంటే ఇలాంటి పరిస్థితి

మిగతా 2వ పేజీలో..

సంపుటి : 14 ● సంచిక : 87 Simultaneously Published from Kurnool AP &TS, Bengaluru, Mumbai, Chennai, Kerala, Patna, Kolkata & Delhi శుక్రవారం 10 ఏప్రిల్ 2026 ● పేజీలు : 8 ● వెల 2/-

## వ్యతిరేక వార్తలు వస్తే దాడులు చేయడం సరికాదు

**శాంతియుత నిరసనలతో ఖండించాలి**

**మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు**



**చిత్తూరు,ఏప్రిల్9 ( చట్టం న్యూస్ ):** పత్రికల్లో, మీడియాల్లో ఏమైనా అసత్య ప్రసారాలు వస్తే వాటిపైన శాంతియుతంగా నిరసనలు తెలిపే హక్కు ఉందని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు వ్యాఖ్యానించారు. అలాగే వాటికి ఖండనలు ఇచ్చి తమ నిరసనలు తెలప వచ్చన్నారు. అలా కాకుండా మీడియాపై భౌతిక దాడులకు పాల్పడటం మంచి పద్ధతి కాదని పేర్కొన్నారు. మీడియా స్వేచ్ఛకు విఘాతం కల్పించే చర్యలకు పాల్పడటం ఏ రాజకీయ పార్టీలకైనా తగదని అన్నారు. పత్రికా స్వేచ్ఛపై భౌతిక దాడులకు పాల్పడితే ఏ రాజకీయ పార్టీ అయినా సరే ఆ చర్యలను తాను తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. గురువారం చిత్తూరులోని

మిగతా 2వ పేజీలో..

## మావిగన్ పేరుతో మరో నాటకం

**ఇది చెబితేనే జనం నవ్వుకుంటున్నారు**

**జగన్ తీరుపై మండిపడ్డ హోంమంత్రి అనిత**



ఏలూరు,ఏప్రిల్9 ( **చట్టం న్యూస్** ):మావిగన్' పేరు ఎత్తితే జనం నవ్వుకుం టున్నారని హోం మంత్రి అనిత వ్యాఖ్యలు చేశారు. అమరావతిపై అక్కసుతో ఇలా చేస్తున్నారని, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై

మిగతా 2వ పేజీలో..

## మూడు రాజధానులంటూ రుషికొండను మింగారు

- ఇప్పుడేమో మావిగన్ పేరుతో జోకర్‌గా మారారు
- వైఎస్సార్ పేరు తప్ప ఆయన ఆశయాలను తుంగలో తొక్కారు
- జగన్ తీరుపై ఘాటు విమర్శలు చేసిన వైఎస్ షర్మిల



**అమరావతి,ఏప్రిల్9 ( చట్టం న్యూస్ ):** వైఎస్సార్ తన జీవిత కాలం వ్యతిరేకించిన బీజేపీకి దత్తపుత్రుడుగా జగన్ మారారని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై కాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్

మిగతా 2వ పేజీలో..



## ఒక యుద్ధం..

# అనేక చేదు అనుభవాలు !

ట్రంప్, నెతన్యాహులు కలిసి ప్రపంచాన్ని గందరగోళంలోకి నెట్టడమే కాకుండా ఓ రకంగా చెప్పాలంటే ఫూల్స్‌ను చేశారు. ఇరాన్ వద్ద శుద్ధి చేసిన యురేనియం నిల్వలు ఉన్నాయని ప్రపంచాన్ని నమ్మించారు. అక్కడి నాయకత్వాన్ని మార్చాలని, తద్వారా యురేనియం స్వాధీనం చేసుకుంటామని అనుకున్నారు. కానీ ఈ రెండూ పక్కకు పోయి, ఇప్పుడు హర్మూజ్ జలసంధ తెరిస్తే చాలన్నట్లుగా వ్యవహారానికి దిగారు. ఇరాన్ బిగుసుకుని కూర్చోవడంతో హర్మూజ్ జలసంధి వ్యవహారం మళ్లీ మొదటికి వచ్చింది. ఇరాన్‌ను దారిలోకి తెచ్చుకునేందుకు అనూహ్యంగా పాక్‌ను ట్రంప్ రంగంలోకి దింపారు. ఇరాన్ వద్ద ఉన్న యురేనియం స్వాధీనం చేసుకోవడం.. ఆ దేశంలో ప్రస్తుతం ఉన్న పాలకులను మార్చి తమకు అనుకూలంగా ఉండేవారిని నియమించడం.. అనే రెండు లక్ష్యాలతో అమెరికా, ఇజ్రాయెల్ ఆ దేశంపై యుద్ధాన్ని మొదలుపెట్టాయి. కానీ దాదాపు 40 రోజుల యుద్ధంలో అది నెరవేరలేదు. ఇరా÷- నేత కమేనీ మరణించినా, ఆయన కుమారుడు మరో నేతగా ముందుకు వచ్చారు. అక్కడి ప్రజలు కూడా అమెరికాకు లొంగలేదు. నలభై రోజులు గడిచాక పరిస్థితి చూస్తే.. ఆ రెండు లక్ష్యాలనూ సాధించడంలో ట్రంప్, నెతన్యాహులు పూర్తిగా విఫలమయ్యారనే చెప్పాలి. ప్రపంచం కూడా ఇది గుర్తించింది. వాస్తవంగా చెప్పాలంటే.. రూ.లక్షల కోట్లు ఖర్చు చేసి, వందలాది మంది ప్రాణాలను బలిగొని, ప్రత్యక్షంగా గల్ఫ్ ప్రాంతాన్ని దెబ్బతీయడానికి కారణమయ్యారు. ఇంధన కొరతకు కారణమయ్యారు. పరోక్షంగా,ప్రత్యక్షంగా ప్రపంచదేశాల ఆర్థిక

మిగతా 2వ పేజీలో..

# ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నాం

- 21 నెల్లోనే ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాం
- జగన్ పాలనలో వ్యవస్థలు గాడి తప్పాయి
- విభజన కన్నా జగన్ వల్లనే ఎపి నష్టపోయింది
- 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో సిఎం చంద్రబాబు
- బాపట్ల జిల్లా సూరేపల్లిలో పట్టా పుస్తకాలు అందచేత




**బాపట్ల,ఏప్రిల్9 (చట్టం న్యూస్):** ప్రజలకు సుపరిపాలన అందిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చామని..దానిని నిలబెట్టుకున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. 21 నెలల్లోనే ప్రజల జీవితాల్లో వెలుగులు నింపామన్నారు. ఎన్నికల్లో చెప్పనివి కూడా అమలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని సీఎం విమర్శించారు. గురువారం భట్టిప్రోలు మండలం సూరేపల్లిలో పర్యటించిన సీఎం.. 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా రైతులకు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. విభజన కంటే వైసీపీ పాలనలోనే ఏపీకి ఎక్కువ నష్టం జరిగిందన్నారు. వైసీపీ హయాంలో మహిళలకు రక్షణ లేదన్నారు. జగన్ పాలనలో వ్యవస్థలు గాడి తప్పాయని.. దారిలో పెడుతున్నామని వెల్లడించారు. వైసీపీ హయాంలో ప్రజల భూములపై కన్నేశారని.. ప్రతి గ్రామంలో, ప్రతి ఇంట్లో భూ వివాదాలకు తెరలేపారని మండిపడ్డారు. 'పట్టా పుస్తకంపై జగన్ ఫొటో వేసుకున్నారు.. ఆస్తి మీది.. ఫొటో ఆయనది' అని విమర్శించారు. ప్రజల ఆస్తులకు భద్రత ఇవ్వాలనే పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నామని సీఎం స్పష్టం చేశారు. గత పాలకులు చేసిన పనులు చూసి తనకే మతిపోయిందని సీఎం అన్నారు. నూటికి 90శాతం రెవెన్యూ సమస్యలపైనే అర్జీలు వచ్చేవన్నారు. ప్రజల ఆస్తులకు భద్రత ఇవ్వాలనే పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రతినెలా 9న ఒక ప్రాంతంలో రైతులకు పాస్ పుస్తకాలు అందిస్తామని.. జులై నాటికి 9 లక్షల పాస్ పుస్తకాలు ఇస్తామని వెల్లడించారు. 2027 మార్చి నాటికి కోటి 12లక్షల పాస్ పుస్తకాలు అందిస్తామని వెల్లడించారు. ఎవరూ ట్యాంపర్ చేయలేని విధంగా రికార్డులు మారుస్తున్నామని చెప్పారు. రైతులకు ఇస్తున్న పాస్ పుస్తకాలను ఎవరూ తారుమారు చేయలేరన్నారు. కరెన్సీకి వాడే టెక్నాలజీని పట్టాదారు పాస్ పుస్తకాలకు వాడామని తెలిపారు. అధికారంలోకి రాగానే ల్యాండ్ సీలింగ్ చట్టాన్ని రద్దు చేశామని సీఎం తెలిపారు. 22ఏ నుంచి మీ భూములు తొలగిస్తామని హామీ ఇస్తున్నట్లు చెప్పారు. భూ రిజిస్ట్రేషన్ల పద్ధతిలో కూడా మార్పులు తీసుకొస్తామన్నారు. తల్లిని కోర్టుకు ఈడ్చిన వ్యక్తి మనకు ఆదర్శం కాకూడదని సీఎం అన్నారు. సూర్యలంక బీచ్‌ను అభివృద్ధి చేస్తున్నామని ముఖ్య మంత్రి తెలిపారు. భూమి నుంచి వచ్చే ఆదాయమే కాకుండా.. సముద్రాన్ని వినియోగించు కోవాలని సూచించారు. గత ప్రభుత్వం ఇష్టానుసారం అప్పులు చేసిందని.. ప్రతి దానిపైనా అప్పులు తీసుకొచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేకపోయిందన్నారు. ఆనాడు

మిగతా 2వ పేజీలో..

## తాత్కాలిక కాల్పుల విరమణ జరిగినా..

**సైనిక బలగాలు ఇరాన్ చుట్టూ కొనసాగుతాయి**

**స్పష్టం చేసిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్**



వాషింగ్టన్,ఏప్రిల్9(**చట్టం న్యూస్**): అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్ పూర్తిగా ఒప్పందాన్ని అమలు చేసే వరకు అమెరికా సైనిక బలగాలు అక్కడే

## వైఎస్ మరణం వేళ ..సిఎం పదవి కోసం ఎత్తులు

- ఆనాడు సంతకాల సేకరణలో జగన్ బిజీ
- బొత్స కూడా వైఎస్ మృతిపై అనుమానించారు
- ఒక్క అవకాశం అంటూ రాష్ట్రంలో విధ్వంసం సృష్టించారు
- జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి అచ్చన్నాయుడు



**అమరావతి,ఏప్రిల్9(చట్టం న్యూస్) :** దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి చనిపోయిన సమయంలో జగన్ ఎక్కడ ఉన్నారో చెప్పాలని ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు. అమరావతిలోని సచివాలయంలో మంత్రి అచ్చెన్నాయుడు మీడియా సమావేశంలో మాట్లాడారు. ఓ వైపు వైఎస్ ఆచూకీ తెలియక అందరూ ఆందోళన చెందుతుంటే సీఎం పదవి కోసం పాకులాడుతారా? అని ప్రశ్నించారు. ఏం జరిగిందో

మిగతా 2వ పేజీలో..

## వైఎస్ గురించి ఎందుకు మాట్లాడుతారు

**అమరావతి గురించి మాట్లాడుకోండి**

**అచ్చన్నాయుడు వ్యాఖ్యలు అహంకారపూరితం**

**మండిపడ్డ మాజీమంత్రి బొత్స సత్యనారాయణ**



విశాఖపట్నం,ఏప్రిల్9 (**చట్టం న్యూస్**): వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు దిగజారి మాట్లాడుతున్నా రని వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు. మంత్రి అచ్చెన్నాయుడు వ్యాఖ్యలు ఖండించడానికి తాను మీడియా ముందుకు రాలేదన్నారు. ఆయన వ్యాఖ్యలు అహంకార పూరితంగా ఉన్నాయని బొత్స అభివర్ణించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డికి తనకు మధ్య ఎంతో

మిగతా 2వ పేజీలో..

## మూడు రాష్ట్రాల్లో ముగిసిన పోలింగ్

**భారీగా పోలింగ్ శాతం నమోదు**

**అవాంఛనీయ ఘటనలు లేకుండా పోలింగ్ ప్రశాంతం**



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 9(చట్టం న్యూస్) :** అసోం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పోలింగ్ జరిగింది. పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు ఇసి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంది. గురువారం సాయంత్రం 5 గంటలకు ఆయా రాష్ట్రాల్లో పోలింగ్ ముగిసింది. ఇప్పటి వరకు పుదుచ్చేరిలో 86.92 శాతం, అసోంలో 84.42 శాతం, కేరళంలో 75.01 శాతం పోలింగ్ నమోదు అయిందని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. గురువారం ఉదయం అసోం (126), కేరళం (140), పుదుచ్చేరి (30) లలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రారంభమైంది. ఉదయం నుంచే తమ

మిగతా 2వ పేజీలో..

# ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నాం

**మొదటి పేజీ తరువాయి..**

హైదరాబాద్‌ను డెవలప్ చేశానని.. ఇప్పుడు అమరావతిని నిర్మిస్తున్నట్లు సీఎం తెలిపారు. అన్నీ ఆలోచించే రాజధానికి అమరావతి పేరు పెట్టానని స్పష్టం చేశారు. 'ప్రజా రాజధాని.. దేవతల రాజధాని.. అమరావతి' అని పేర్కొన్నారు. ఆనాడు బాబాయ్‌ని చంపి.. ఆ నేరం తనపై వేశారని సీఎం మండిపడ్డారు. అమరావతిపై జగన్ కక్షగట్టారని.. ఆనాడు ఆడబిడ్డలను వేధించారన్నారు. డ్రోన్లతో ఆడబిడ్డలను వీడియోలు తీశారని, లాఠీలతో కొట్టించారని గుర్తుచేశారు. అమరావతి విషయంలో న్యాయం, ధర్మం, చట్టం గెలిచిందన్నారు. ప్రాంతాలు, కులాలతో రాజకీయం చేస్తే గెలవలేమని చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు జగన్ ఒక్కడే సైకో అనుకున్నామని.. వైసీపీ నేతలంతా సైకోలుగా మారారని వ్యాఖ్యానించారు. 'నీలాంటి వెయ్యి మంది సైకోలు వచ్చినా అమరావతి ఆగదు' అని స్పష్టం చేశారు. అధికారంలో ఉంటే విధ్వంసం చేశారని... ప్రతిపక్షంలో ఉంటే బెదిరిస్తున్నారని అన్నారు. రాష్ట్రాన్ని నాశనం చేయాలనుకుంటే.. దాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యత అని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పుకొచ్చారు.

# తాత్కాలిక కాల్పుల విరమణ జరిగినా..

**మొదటి పేజీ తరువాయి..**

కొనసాగుతాయని తెలిపారు. ఇరాన్-అమెరికా మధ్య బుధవారం రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ తమ దేశానికి చెందిన యుద్ధ నౌకలు, విమానాలు, సైనికులు, ఆయుధాలు మొదలైనవి ఇరాన్ పరిసర ప్రాంతాల్లోనే ఉంటాయని ట్రంప్ పేర్కొన్నారు .యుద్ధం ముగింపునకు సంబంధించి పూర్తి స్థాయి ఒప్పందం అమలయ్యేంత వరకు సైనికులు వెనక్కి రారని ట్రంప్ తెలిపారు. ఒకవేళ ఒప్పందాన్ని ఇరాన్ పాటించకపోతే మునుపెన్నడూ చూడని స్థాయిలో విరుచుకుపడతామని హెచ్చరించారు. హోర్ముజ్ జలసంధి మార్గం సురక్షితంగా ఉండాలని, నౌకాయానం నిరంతరం కొనసాగాలని అన్నారు. ఒప్పందం కుదిరేవరకు అమెరికా సైన్యం అక్కడే విశ్రాంతి తీసుకుంటూ, తమ తదుపరి మిషన్ కోసం ఎదురుచూస్తుందన్నారు. మరోవైపు తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నప్పటికీ, లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు భారీగా కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్ దాడుల్లో కనీసం 254 మంది మరణించినట్టు వార్తలు వస్తున్నాయి. 1,100 మందికి పైగా గాయపడ్డారని సమాచారం. ముఖ్యంగా బీరుట్, దక్షిణ లెబనాన్ ప్రాంతాల్లో నష్టం మరింత తీవ్రంగా ఉందని వార్తలు వస్తున్నాయి.

# వ్యతిరేక వార్తలు వస్తే దాడులు చేయడం సరికాదు

**మొదటి పేజీ తరువాయి..**

ఎస్పీ సావిత్రమ్మ ప్రభుత్వ మహిళ కళాశాల స్నాతకోత్సవానికి వెంకయ్య నాయుడు హాజరయ్యారు. కళాశాల ఆవరణలో చిత్తూరు మాజీ ఎంపీ చంగల్రాయ నాయుడు సహకారంతో నూతనంగా నిర్మించిన మహిళ వసతి భవనానికి ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడారు. మాతృభాషను మరిస్తే అమ్మను మరిచినట్లేనని వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు. జన్మనిచ్చిన తల్లి ఊరు, దేశాన్ని ఎవరు మరువకూడదని చెప్పుకొచ్చారు. విద్యార్థులు యువత సోషల్ మీడియా ఊబిలో పడవద్దని సూచించారు. మనిషి జీవన ప్రమాణం మెరుగుపడాలంటే అందుకు అనుగుణంగా ఆహారపు అలవాట్లను కొనసాగించడం మంచిదని అన్నారు. విద్యార్థులకు మొదటి ప్రాధాన్యం చదువుతోపాటు ఆటలకు ఇవ్వాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆరోగ్యం కోసం తీసుకువచ్చిన యోగా కార్యక్రమాన్ని ప్రపంచ దేశాలు స్వాగతించాయని.. అమలు చేయడానికి శ్రీకారం చుట్టాయని ప్రస్తావించారు. తాను రాజకీయ వారసత్వానికి వ్యతిరేకినని.. కానీ సేవా కార్యక్రమాలు కొనసాగించే కుటుంబాల వారసత్వాన్ని ప్రోత్సహిస్తానని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

# మావిగన్ పేరుతో మరో నాటకం

**మొదటి పేజీ తరువాయి..**

హోం మంత్రి విరుచుకుపడ్డారు. 'గత వైసీపీ హయాంలో కనీసం ఒక ఫైర్ ఇంజన్ కూడా కొనుగోలు చేయలేదని విమర్శించారు. తప్పు చేసిన వారి విషయంలో చట్ట ప్రకారమే చర్యలు తీసుకుంటామన్నారు. అవగాహన లేని వాళ్ళు గతంలో ఇష్టానుసారంగా వ్యవహరించి కోర్టుల నుంచి మొట్టి కాయలు వేయించుకున్నారని తెలిపారు. విజ్ఞత కలిగిన నాయకులు మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో అలాంటి తప్పులు చేయదలుచుకోలేదని హోం మంత్రి స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ఏదైనా చట్ట ప్రకారం చేయడమే తప్ప ఎక్కడా ఉదాసీనతగా వ్యవహరించదని పేర్కొన్నారు. రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థకు అత్యాధునిక సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ఉన్నట్లు హోంమంత్రి అనిత వెల్లడించారు. ఉదయం ఏలూరు చేరుకున్న హోం మంత్రికి ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, బడేటి రాధాకృష్ణ, గన్ని వీరాంజనేయులు, రెడ్డి అప్పలనాయుడు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రూ.2 కోట్ల 72 లక్షలతో నిర్మించిన మహిళా పోలీస్ స్టేషన్ భవనాన్ని అనిత ప్రారంభించారు. ఆపై పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్, జిల్లా ఎస్పీ ప్రతాప్ కిషోర్ పాల్గొన్నారు.

# మూడు రాజధానులంటూ రుషికొండను మింగారు

**మొదటి పేజీ తరువాయి..**

అధ్యక్షురాలు షర్మిల షాకింగ్ కామెంట్స్ చేశారు. ఇదేనా వారసత్వం అంటే అని ఎద్దేవా చేశారు. వైసీపీ హయాంలో మూడు రాజధానుల పేరుతో రుషికొండ మింగేసి సొంతానికి ప్యాలెస్‌లు కట్టుకున్నారని ఆరోపించారు. ఇప్పుడు 'మావిగన్ జోకర్'గా జగన్ మిగిలారని సెటైర్లు గుప్పించారు. సంక్షేమానికి సారథి దివంగత నేత వైఎస్సార్ అని కొనియాడారు. ఆయన ప్రతీ పథకం ప్రజల కష్టం, కన్నీళ్ల నుంచి పుట్టిందేనని వ్యాఖ్యానించారు. ఈ మేరకు షర్మిల ఓ ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ నాయకుడు, మా నాన్న వైఎస్సార్ ప్రజాప్రస్థానం తెలుగు ప్రజల గుండెల్లో ఈరోజుకి పదిలమని షర్మిల చెప్పుకొచ్చారు. ఏప్రిల్ 9, 2003లో చేవెళ్ల నుంచి ఇచ్ఛాపురం దాక ప్రజాహితమే పరమావధిగా వైఎస్సార్ చేపట్టిన1457 కిలోమీటర్ల పాదయాత్ర సాగిందని తెలిపారు. ఈ పాదయాత్రకు 23 ఏళ్లని చెప్పారు. వారసులమని చెప్పుకునే జగన్ మోహన్ రెడ్డి వైఎస్సార్ పేరును వాడుకున్నారు తప్పితే.. ఆయన ఆశయాలకు వారసులు ఎందుకు కాలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. వైసీపీలో నిజంగా వైఎస్సార్ ఐడియాలజీ ఉంటే జగన్ సీఎం అయ్యాక కూడా వైఎస్సార్ జలయజ్ఞాన్ని ఎందుకు పూర్తి చేయలేదని నిలదీశారు. 'మాట తప్పం మడమ తిప్పం' అనే వైఎస్సార్ లైన్ వాడుకోవడం తప్పిస్తే, పూర్తి మద్యపాన నిషేధమని మాట ఇచ్చి, కల్తీ మద్యం అమ్మి 'ఓన్లీ క్యాష్' మాఫియా ఎందుకు చేశారని షర్మిల ప్రశ్నించారు. వారసులమని చెప్పుకొనే జగన్ కేవలం వైయస్సార్ పేరును మాత్రమే వాడుకున్నారని వైఎస్ షర్మిల విమర్శించారు. వైఎస్ఆర్ ఆశయాలకు జగన్ వారసులు కాలేదని ఎద్దేవా చేశారు. వైఎస్ఆర్ భావజాలం ఉంటే జలయజ్ఞం ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. 'వైఎస్ఆర్ వ్యతిరేకించిన భాజపాకి దత్తపుత్రుడిగా ఎందుకు మారారు? ఎస్సీలు, క్రైస్తవులపై దాడులు జరుగుతుంటే మౌనంగా ఎందుకున్నారు? మూడు రాజధానుల పేరుతో రుషికొండ మింగేసి ప్యాలెస్‌లు కట్టారు. ఇప్పుడు 'మావిగన్ జోకర్'గా మిగిలారు. వైయస్సార్ హయాంలో రాష్ట్రంలోనే ప్రారంభించిన ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తే మౌనంగా ఎందుకున్నారని షర్మిల ప్రశ్నించారు.

# రాష్ట్ర ముఖ్య సలహాదారుగా గడప కోటేష్ కుమార్

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఏప్రిల్ 9,( చట్టం బ్యూరో)** : తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర ముఖ్య సలహాదారుగా ప్రముఖ ఉద్యోగ సంఘాల, బీసీ సంఘాల జాతీయ నాయకులు గడప కోటేష్ కుమార్ లను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ ఉత్తర్వులు జారీచేశారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వార్డు సభ్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వార్డు సభ్యుల సంక్షేమ సంఘం బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.




# ఒక యుద్ధం.. అనేక చేదు అనుభవాలు !

**మొదటి పేజీ తరువాయి..**



వ్యవస్థలను దెబ్బతీసారు. ట్రంప్ కాల్పుల విరమణను ప్రకటించిన తర్వాత కూడా ఇరాన్ క్షిపణులను ప్రయోగించడం.. చెక్కుచెదరని ఆ దేశ రాజకీయ నాయకత్వ సంకల్ప బలానికి, ఆ దేశ సైనిక సామర్థ్యానికి నిదర్శనమని రక్షణ రంగ నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఒక శక్తిమంతమైన దేశం చిన్నదేశంపై విరుచుకుపడి.. పూర్తిగా ఓడించలేకపోతే, అది ఆ చిన్నదేశం విజయం కిందే పరిగణించాలి. ఆ కోణంలో చూస్తే ఇరాన్‌ను ఈ యుద్ధంలో విజేతగానే చూడాలి. ఎందుకంటే సర్వనాశనం చేస్తామన్న ట్రంప్ తోక ముడిచారనే చెప్పాలి. స్వదేశంలో ట్రంప్ విపరీతమైన వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు. అలాగని ఈ యుద్ధంలో ఇరాన్ సంపూర్ణంగా గెలిచిందని కూడా చెప్పలేం. ఎందుకంటే ఇరాన్ భారీగానే నష్టపోయింది. అది కుదురుకోవడానికి మరో దశాబ్దం పట్టవచ్చు. ఎందుకంటే.. ఎంతో మంది ఇరాన్ పౌరులు ఈ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయారు. ఆ దేశంలోని మౌలికసదుపాయాలు, చమురు క్షేత్రాలు, పారిశ్రామిక కేంద్రాలు దారుణంగా దెబ్బతిన్నాయి. దేశ అగ్ర నాయకత్వాన్ని ఇరాన్ కోల్పోయింది. ఆ దేశ అణు కేంద్రాలు ధ్వంసమయ్యాయి. ఇరాన్‌కన్నా ఎక్కువగా ఈ యుద్ధంలో నష్టపోయింది గల్ఫ్ దేశాలు. యూఏఈ, సౌదీ, కువైత్, ఇరాక్, బహరైన్‌లోని పలు ప్రాంతాలు ఇరాన్ క్షిపణులు, డ్రోన్ల దాడులకు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఒక్క యూఏఈపైనే ఇరాన్ దాదాపు 520 క్షిపణులు, 2000 కామికాజీ డ్రోన్లను ప్రయోగించింది.

దీంతో, యూఏఈకి ఆర్థిక ఇంజన్లు అయిన దుబాయ్, షార్జా వంటివి తీవ్రంగా ప్రభావితమయ్యాయి. దుబాయ్ పర్యాటక, రియల్ ఎస్టేట్ రంగాలు కుప్పకూలాయి. అటు.. సౌదీ వద్దనున్న అత్యాధునిక అమెరికన్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్.. ఇరాన్ దాడులను పూర్తిగా అడ్డుకోలేకపోయాయి. ఫలితంగా సౌదీలోని రాస్‌తనూరా వంటి చమురుశుద్ధి కర్మాగారాలు, పలు పారిశ్రామిక ప్రాంతాలు దెబ్బతిన్నాయి. అమెరికా, ఇజ్రాయెల్ కాస్త తగ్గి, చర్చలకు రావడానికి.. గల్ఫ్ దేశాలపై ఇరాన్ చేసిన ఈ దాడులు కూడా ఒక కారణం. ఈ యుద్ధం వల్ల అమెరికా ఆర్థికంగా నష్టపోవడమే కాదు. ఆ దేశ పరపతి కూడా పోయింది. ఇకపై అమెరికా సైనికశక్తిని చూసి గతంలో భయపడినట్టుగా ఎవరూ భయపడే పరిస్థితి ఉండదు. ఇకపోతే యుద్ధం జరుగుతుండగా.. ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధిపై ఇరాన్ పట్టుబిగించి, రాకపోకలను కట్టడి చేయడంతో ఓ రకంగా చెప్పాలంటే ట్రంప్‌కు ముచ్చెమటలు పట్టాయనే చెప్పాలి. అంతేగాకుండా ఇరాన్ ఎదురుదాడిని కూడా అమెరికా ఊహించి ఉండలేదు. నోటికొచ్చినట్టు మాట్లాడిన ట్రంప్.. ఇప్పుడు ర్మూజ్ జలసంధిని తెరవాలంటూ పదేపదే బెదిరింపులు జారీ చేశారు. అదీ జరగలేదు. యుద్ధం మొదలైనరోజే సుప్రీం లీడర్ ఆయతొల్లా ఖమేనీ చనిపోయినా.. ఆయన కుమారుడు మొజ్తబాకు పట్టంగట్టి ఇరాన్ ఈ యుద్ధాన్ని కొనసాగించింది.

కాలక్రమంలో అగ్రనాయకులు ఎందరు మరణించినా.. యుద్ధాన్ని మాత్రం ఆపలేదు! ఓ రకంగా చెప్పాలంటే అమెరికాను సవాల్ చేసింది. ఒక దశలో తన దూకుడుతో అమెరికావిమానవాహక యుద్ధనౌకను సైతం వెనక్కి తగ్గేలా చేసింది. మా మీదకి దాడికి వస్తే.. ఈ ప్రాంతంలో నీ మిత్రదేశాలను నేను దెబ్బతీస్తా అని గల్ఫ్ దేశాలకు ముడిపెట్టి హెచ్చరించింది. దాడులు చేసి అమెరికాను నిలువరించ గలిగేలా ఎదురుదాడులతో బెంబేలు పెట్టింది. అత్యంత శక్తిమంతమైన అమెరికా సైన్యాన్ని, అత్యాధునిక సాంకేతికత కలిగిన ఇజ్రాయెల్‌ను ఎదుర్కొని ఇరాన్ తన ఉనికిని కాపాడుకుంది. బెరుకు లేకుండా యుద్ధం లోకి దిగింది. ఇప్పుడు లెబనాన్‌పై దాడులను ఆపకుంటే ర్మూజ్ తెరిచేది లేదని ఉడుంపట్టు పట్టింది. అమెరికా, ఇజ్రాయెల్ కలసి ఇరాన్‌లోని అణు కేంద్రాలను ధ్వంసం చేసి ఉండవచ్చు. కానీ ఇరాన్ వద్ద ఉన్న శుద్ధి చేసిన యురేనియంను మాత్రం స్వాధీనం చేసుకోలేకపోయాయి. ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధిపై ఇరాన్‌కు గతంలో లేని పట్టు ఇప్పుడు రావడానికి ఈ యుద్ధమే కారణ మైంది. ఇప్పుడా మార్గంలో టోల్ వసూలు ప్రతిపాదన ద్వారా దానిపై శాశ్వత నియంత్రణకు ఇరాన్ ప్రయత్నాలు చేస్తోంది. హోర్ముజ్ జలసంధిపై ఇరాన్ తన పట్టును కొనసాగించి, పూర్తిగా నియంత్రించ గలిగితే.. ఆ దారి గుండా ఎగుమతి, దిగుమతులకు యూఏఈ పూర్తిగా ఇరాన్ దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంటుంది.

# మూడు రాష్ట్రాల్లో ముగిసిన పోలింగ్

**మొదటి పేజీ తరువాయి..**

ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు బారులు తీరారు. ఈ ఎన్నికల పోలింగ్ వేళ.. ఏర్పాట్లను ఎన్నికల సంఘం సర్వం సిద్ధం చేసింది. ఆయా రాష్ట్రాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద భారీగా భద్రతా సిబ్బందిని మోహరించారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. మొత్తం 296 నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. కేరళ, పుదుచ్చేరిలలో సాయంత్రం 6గంటలకు పోలింగ్ ముగియగా.. అస్సాంలో ఐదు గంటలకే పూర్తయ్యింది. మూడు ప్రాంతాల్లోనూ ఈసారి భారీ సంఖ్యలో ఓటర్లు తరలివచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. కేరళలోని 140 నియోజకవర్గాల్లో 2.71 కోట్ల మంది ఓటర్లు ఉండగా.. పోలింగ్ బూత్‌లకు భారీగా తరలివచ్చారు. సాయంత్రం 5గంటల వరకు 75శాతం పోలింగ్ నమోదైంది. ఈసారి కోయ్‌కోడ్‌లో అత్యధికంగా 77శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. గత ఎన్నికల్లో రాష్ట్రంలో 74.06శాతం పోలింగ్ నమోదు కాగా.. ఈసారి స్వల్పంగా పెరిగింది. అస్సాంలో 126 నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. రాష్ట్రంలో 2.5 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. సాయంత్రం 5గంటల వరకు 84శాతానికిపైగా పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. గత ఎన్నికల్లో 82శాతం పోలింగ్ నమోదు కాగా, ఈసారి మరింత పెరిగింది. దల్‌గావ్‌లో అత్యధికంగా 94.57శాతం పోలింగ్ నమోదైంది. పుదుచ్చేరిలోనూ భారీ సంఖ్యలో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇక్కడ మొత్తం 30 అసెంబ్లీ స్థానాలుండగా.. సాయంత్రం ఆరు గంటలకు పోలింగ్ ముగిసింది. ఐదు గంటల వరకే 86శాతం పోలింగ్ నమోదు కాగా.. ఇది మరింత పెరగనుంది. పోలింగ్ సమయం ముగిసినప్పటికీ.. అప్పటికే పోలింగ్ కేంద్రాల్లో క్యూ లైన్‌లలో ఉన్నవారికి టోకెన్లు ఇచ్చి పోలింగ్‌కు అనుమతించినట్లు సమాచారం. ఈ ఏడాది మార్చి రెండో వారంలో దేశంలోని నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత



ప్రాంతంలోని అసెంబ్లీలకు కేంద్రం ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ప్రకటించింది. అసోం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీలకు ఏప్రిల్ 9వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపింది. తమిళనాడులోని 234 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 23వ తేదీన ఒక దశలో ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని వెల్లడించింది. పశ్చిమ బెంగాల్‌లోని 294 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు విడతలుగా ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని పేర్కొంది. మే 4వ తేదీన ఈ ఐదు రాష్ట్రాల్లో ఓట్ల లెక్కింపు పక్రియ చేపట్టడతామని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

-----------

# వైఎస్ మరణం వేళ ..సిఎం పదవి కోసం ఎత్తులు

**మొదటి పేజీ తరువాయి..**

నిర్ధరణ కాకముందే సీఎం పదవి కోసం సంతకాల సేకరణ చేస్తారా? అని విమర్శించారు.

అప్పుడు రిలయన్స్ ఏజెన్సీలపై దాడి చేయించారు. మళ్లీ అదే రిలయన్స్‌ను మంచి చేసుకుని రాజ్యసభ స్థానాలిచ్చారు. చాలామంది సీనియర్ నాయకులు అనేక రకాలుగా మాట్లాడారు. వైఎస్ మృతి వెనుక జగన్ హస్తం ఉందని సాక్షాత్తూ బొత్సనే మాట్లాడారు. సభ్య సమాజంలో ఎవరూ ఇలాంటి పనులు చేయరని అనుకున్నాం. ఒక సైకోకు పదవీ వ్యామోహం వస్తే.. ఆ పదవి కోసం ఏమైనా చేస్తారు. తండ్రి మరణాన్ని సానుభూతిగా మలచుకుని ఎలా ప్రవర్తించారో చూశాం. తండ్రి మరణం నిర్ధరణ కాకముందే సీఎం పదవి కోసం సంతకాలు ఎలా సేకరించారో చూశాం అని అచ్చెన్నాయుడు ఘాటుగా విమర్శించారు. 2019 ఎన్నికల్లో ఒక్క అవకాశం అని అధికారంలోకి వచ్చి రాష్ట్రంలో విధ్వంసం సృష్టించారని మంత్రి మండిపడ్డారు. రాష్ట్రంపై జగన్‌కు ఎందుకింత కక్ష అని ప్రశ్నించారు. ఎన్డీఏపై అచంచల విశ్వాసంతో ప్రజలు అధికారం ఇచ్చారని తెలిపారు. 22 నెలల్లోనే కేంద్రం సాయంతో రాష్ట్రాన్ని గాడిలో పెట్టామని చెప్పారు. 2004లో రాజశేఖర్ రెడ్డి సీఎం అయ్యారని... నాడు వారి ఆర్థిక పరిస్థితి ప్రతి ఒక్కరికీ తెలుసన్నారు. వైఎస్సార్‌ను జగన్ మానసిక క్షోభకు గురిచేసినట్లు చెప్పారు. వైఎస్ చనిపోయినప్పుడు జగన్ ఎక్కడున్నారని ప్రశ్నించారు. 'వైఎస్సార్ ఆచూకీపై అందరూ ఆందోళన చెందుతుంటే సీఎం పదవి కోసం జగన్ పాకులాడతారా? ఏం జరిగిందో నిర్ధారణ కాకముందే సీఎం పదవి కోసం సంతకాలు సేకరిస్తారా? ఇతర రాష్ట్రాల్లో జగన్ ఉండాల్సిన అవసరం ఏంటి?' అంటూ మంత్రి ప్రశ్నల వర్షం కురిపించారు.

బాబాయిని కిరాతకంగా చంపింది జగన్ కాదా అని మంత్రి నిలదీశారు. తల్లి, చెల్లిని రోడ్డున పడేసిన విషయం గుర్తులేదా అని ప్రశ్నించారు. పదవి గురించి తప్ప.. జగన్‌కు మరో ఆలోచన లేదని విమర్శించారు. వైఎస్ మృతిలోనూ జగన్ పాత్ర ఉందన్న అనుమానాలున్నాయని తెలిపారు. సైకోకు పదవి ఇస్తే ఎలా ఉంటుందో జగన్ పాలన చూస్తే తెలుస్తుందన్నారు. వైఎస్సార్ మృతి వెనుక జగన్ హస్తం ఉందని బొత్స సత్యనారాయణనే మాట్లాడారని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# వైఎస్ గురించి ఎందుకు మాట్లాడుతారు

**మొదటి పేజీ తరువాయి..**

అనుబంధం ఉందని ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ గుర్తు చేసుకున్నారు. గురువారం రాజధాని అమరావతిలో వైసీపీ అధినేత వైఎస్ జగన్‌పై మంత్రి అచ్చెన్నాయుడు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో బొత్స సత్యనారాయణ విశాఖపట్నంలో స్పందించారు. ఈ సందర్భంగా వైఎస్ రాజశేఖర రెడ్డిని గుర్తు చేసుకుని బొత్స తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. టీడీపీపై గతంలో మీరు ఏమన్నారో మర్చిపోయారా అంటూ అచ్చెన్నాయుడును ప్రశ్నించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి చనిపోయిన తర్వాత.. తాను, తన భార్య పావురాల గుట్టకు వెళ్లామని పేర్కొన్నారు. కావాలంటే రాజధాని అమరావతిపై మాట్లాడండి.. అంతేకానీ ఏమిటి ఈ మాటలు? అంటూ అచ్చెన్నాయుడిని బొత్స నిలదీశారు. చనిపోయిన వ్యక్తి గురించి ఎందుకు మాట్లాడతారు? అంటూ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. రాజకీయాలు కోసం ఇంత దిగజారుడా.. ఇదేమి రాజకీయం అంటూ సీఎం చంద్రబాబును బొత్స ప్రశ్నించారు. తానెప్పుడూ పదవుల కోసం పాకులాడలేదని బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు. మంత్రి అచ్చెన్నాయుడు విమర్శలు బాధాకరమన్నారు. వైఎస్ మరణంపై అచ్చెన్నాయుడు దిగజారి విమర్శలు చేశారని చెప్పారు. ఈ సందర్భంగా బొత్స భావోద్వేగానికి గురయ్యారు. వైఎస్‌తో తమ కుటుంబానికి ఎంతో అనుబంధం ఉందని తెలిపారు. తన మంత్రి పదవితో అచ్చెన్న ప్రజలకు న్యాయం చేయాలని పేర్కొన్నారు. రాజకీయాల్లో గౌరవం ఇచ్చి పుచ్చుకోవాలన్నారు. జగన్‌పై రాజకీయ విమర్శలు ఎన్నైనా చేయండని.. వైఎస్ఆర్ మరణం ప్రస్తావన తీసుకురావడం అప్రస్తుతమని తెలిపారు. కావాలంటే పాత వీడియో క్లిప్పింగులు చూసుకోవచ్చున్నారు. మావిగన్ నచ్చకపోతే అమరావతే కావాలని చెప్పండని తెలిపారు.

# సోషల్ మీడియా పోస్టింగ్‌లపై హైకోర్టు ఆగ్రహం

**మొదటి పేజీ తరువాయి..**

పునరావృతం అయ్యేదే కాదు. కోర్టులు, చట్టమంటే భయం కలిగేలా పోలీసుల చర్యలు ఉండాలి. పోలీసులు కఠినంగా ఉంటే 2024 తర్వాత కూడా పోస్టులు పెట్టే ధైర్యం ఎలా వస్తోంది? అభ్యంతరకర పోస్టుల కేసులను డీల్ చేయడంలో పోలీసులు విఫలమయ్యారని ఏపీ హైకోర్టు ఆక్షేపించింది. వైకాపా సోషల్ మీడియా పూర్వ ఇన్‌ఛార్జ్ సజ్జల భార్గవ్‌రెడ్డి పిటిషన్‌పై హైకోర్టు విచారించింది. ఈ కేసులో హైకోర్టులో వాదనలు ముగిశాయి. తీర్పును రిజర్వ్ చేస్తూ ఉన్నత న్యాయస్థానం నిర్ణయం తీసుకుంది.

# దీదీ ఆస్తులు అంతంత మాత్రమే

**చిర,చరాస్థులు కూడా లేవు సొంత ఇల్లు అంతకన్నా లేదు**

**బ్యాకులో కేవలం రూ.12.4లక్షల నగదు నిల్వ**

**కోల్‌కతా,ఏప్రిల్ 9** : మమతా బెనర్జీ పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో ఫైర్ బ్రాండ్ ముఖ్యమంత్రిగా దాదాపు పదిహేనేళ్లుగా కొనసాగుతున్నారు. పశ్చిమ బెంగాల్‌లో ఆమెను అందరూ 'దీదీ' అని పిలుస్తారు. సుదీర్ఘకాలం అధికారంలో ఉన్నప్పటికీ, ఆమె గడుపుతున్న నిరాడంబర జీవితం నేటి తరం రాజకీయ నాయకులకు ఒక ఆదర్శంగా నిలుస్తోందని అంటున్నారు. ఇప్పటికీ తన పేరిట ఒక సొంత ఇల్లు, భూమి లేవని ఆమె వెల్లడించడం మరోసారి చర్చనీయాంశంగా మారింది. త్వరలో జరగనున్న బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భవానీ పూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న మమత బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ వేసే సమయంలో కూడా ఆమె ఎప్పటిలాగే తన ట్రేడ్‌మార్క్ కాటన్ చీర, హవాయి చెప్పులతో ఎంతో సాదాసీదాగా కనిపించడం అందరినీ ఆకట్టుకుంది.మమతా బెనర్జీ అఫిడవిట్‌లో సమర్పించిన ఆస్తుల వివరాలు ఇలా ఉన్నాయి. ఇండియన్ బ్యాంక్‌లో దీదీ పర్సనల్ ఖాతాలో సుమారు రూ.12.4లక్షలు ఉన్నాయి. ఎన్నికల ఖర్చుల కోసం అదే బ్యాంక్‌లో ఉన్న మరో ఖాతాలో రూ.40,000 ఉన్నాయి. అంటే మొత్తం బ్యాంకు నిల్వలు సుమారు రూ.13 లక్షలు. చేతిలో రూ.75,000 నగదు ఉన్నట్లు మమతా బెనర్జీ తన అఫిడవిట్‌లో పేర్కొన్నారు. దీదీ వద్ద కేవలం 9.75గ్రాముల బంగారు ఆభరణాలు మాత్రమే ఉన్నాయి. 2021లో దాని విలువ రూ.88,887 ఉండగా, ప్రస్తుతం బంగారం రేటు పెరగడంతో రూ.1.75లక్షలకు పెరిగింది. మమత బెనర్జీకి సొంత ఇల్లు లేదు. ఎక్కడ వ్యవసాయ భూమి కానీ, నివాస స్థలాలు కానీ లేవని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. కనీసం వ్యక్తిగత వాహనం కూడా లేదని ఆమె తన అఫిడవిట్‌లో తెలిపారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు అంతర్జాతీయ సోషల్ స్టడీస్ ఒలంపియాడ్ లో బంగారు పతకాలు

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఏప్రిల్ 9,( చట్టం బ్యూరో) :** విద్యార్థులకు సాంఘిక శాస్త్రం పట్ల అవగాహన ఉండాలని మరియు వాటిలోని విషయాల పట్ల పట్టు సాధించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గారు స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో చెందినటువంటి విద్యార్థులకు అంతర్జాతీయ సోషల్ స్టడీస్ ఒలంపియాడ్లో బంగారు పతకాలు సాధించడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి సోషల్ స్టడీస్ పట్ల అవగాహన ఉండాలని మరియు వాటిలోని విషయాలను విశ్లేషణాత్మకంగా తెలుసుకొని వివిధ స్థాయిలలో నిర్వహింపబడేటువంటి పోటీ పరీక్షలకు హాజరై విజయాలను నమోదు చేయాలని వారు చెప్పారు.




సాంఘిక శాస్త్రం ద్వారా పోటీ పరీక్షలలో సైతం విజయాలను చాలా సులభంగా సాధిస్తారని వారు అభిప్రాయపడ్డారు. సాంఘిక శాస్త్రంలోని విషయాలు కేవలం పోటీ పరీక్షలకే కాకుండా సామాజిక అవగాహన పెంపొందించుటకు చాలా ఉపకరిస్తాయని వారు చెప్పారు.

ఈ నిర్వహణలో భాగంగా ఇటీవల కాలంలో ప్రముఖ పోటీ పరీక్షల సంస్థ అయినా సిల్వర్ జోన్ ఫౌండేషన్ వారు నిర్వహించినటువంటి అంతర్జాతీయ సోషల్ స్టడీస్ ఒలింపియాడ్ లో పాఠశాలకు చెందినటువంటి పలువురు విద్యార్థులు బంగారు పతకాలతో పాటు రజత పతకాలను సాధించడం చాలా గొప్ప విషయం వారు చెప్పారు

విజేతల వివరాలు.

కోలా అతిథి కిషన్, వి.వేద విహార్, బి. కార్తికేయ గౌడ్, విగ్నేష్ , హెచ్.శ్రీహాన్, చైతన్య తదితరులు బంగారు పతకాలతో పాటు సర్టిఫికెట్లను గెలుచుకున్నారని వారు హర్షం వ్యక్తం చేశారు విద్యార్థులందరికీ పుష్పగుచ్ఛాలను అందజేసి భవిష్యత్తులోను మరిన్ని విజయాలను నమోదు చేయాలని వారు ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# ఘనంగా ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 106, జయంతి

**నార్పల, ఏప్రిల్ 9, (చట్టం) న్యూస్ :** నార్పలమండలం దుర్గం గ్రామం ఆర్డిటి పాఠశాల ఆవరణము నందు గ్రామ సి డి సి మెంబర్లు మహిళా సంఘాల సభ్యులు కలిసి డాక్టర్ ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ గారి 106 వ జయంతి వేడుకలను దుర్గం గ్రామం ఫాదర్ ఫెర్రర్‌ను తమ దైవంగా భావించి. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించడం జరిగినది ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఆయన చేసిన సేవలను కొనియాడుతూ ఆయన 1920, ఏప్రిల్ 9న స్పెయిన్‌లోని బార్సిలోనాలో జన్మించి. 19 జూన్ 2009మరణించారు.

అనంతపురం జిల్లాలో రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేశారు ఇందులో ముఖ్యంగా విద్య వైద్యం ఇల్లు నిర్మాణం. మహిళా సాధికారత. వ్యవసాయము పర్యావరణము క్రీడలు కలలు గ్రామంలో మౌలిక వసతులు వంటి అభివృద్ధి కోసం ఎంతో పనిచేశారు

విన్సెంట్ ఫెర్రర్ జయంతి సందర్భంగా ( హుండీ) "స్పందించు - సాయం అందించు" కార్యక్రమం నుండి నుంచి సాయం సేకరించి పేదలకు, అనాథలకు, వికలాంగులకు సాయం కోసం గ్రామస్తులు తమ ఇళ్లలో ఉంచుకున్న 'సేవా హుండీలను' తెరిచి, అందులో జమ చేసిన మొత్తాన్ని సామాజిక సేవా కార్యక్రమాల కోసం సంస్థకు అందజేస్తామని తెలిపారు అనంతరం కేక్ కట్ చేసి రోజును ఒక పండుగలా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాకే రామాంజనేయులు. సాకే పుల్లన్న సాకే నరసింహులు నెట్వర్క్ లీడర్లు



సాకే పెద్దక్క గీత . మహిళలు పార్వతి పాల్గొన్నారు భాగ్యమ్మ లక్ష్మీదేవి ఝతీవనిఝ తదితరులు

# రామగుండంలో బి.ఎల్.ఓ లు గా రాజీనామా చేసిన 114 మంది ఆర్పీలు బి.ఎల్.ఓ లుగా

**దూర ప్రాంతాలకు పంపడం ద్వారా**

**ఆర్పీ లపై ఆర్థిక భారం పడుతుంది**

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఏప్రిల్ 9,( చట్టం బ్యూరో) :** రామగుండం నియోజకవర్గం లో బూతు లెవెల్ అధికారులుగా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆర్పీలు 2016 నుంచి వారికి అనుకూలమైన ప్రాంతంలో పని చేస్తున్న వారిని రెవెన్యూ అధికారులు కొంతమంది ఆర్పీలను దగ్గరి ప్రాంతం నుండి దూర ప్రాంతాలకు పంపడం వల్ల ఆర్పీ లపై ఆర్థిక భారం పడుతుంది. ఆర్పీ లు ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కు చెందిన వివిధ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి ఇప్పించేందుకు తమ విధులను నిర్వర్తించడం జరుగుతుంది. ఇది కాకుండా అదనంగా ఆర్పీ లు బి.ఎల్.ఓ విధులు కూడా ఎలాంటి బెనిఫిట్ లేకుండా అదనంగా చేయడం జరుగుతుంది. ఆర్పీ లు స్వంతం గా డబ్బులు పెట్టుకుని రవాణా భారాన్ని మోయడం వల్ల వారు ఆర్థికంగా నష్టపోతున్నారు, ఎందుకంటే ఆర్పీలకు గౌరవ వేతనం కూడా 6 వేలు మాత్రమే ఇస్తారు, అదనంగా బి.ఎల్.ఓ లు గా పని చేస్తున్న ఆర్పీ లకు ప్రభుత్వం ఎలాంటి రవాణా ఖర్చులు కూడా ఇవ్వడం లేదు. కనుక దూర ప్రాంతాల కు బి.ఎల్.ఓ లు గా ఆర్పీలు వెళ్ళేందుకు సుముఖంగా లేరు, కొంత మంది అధికారులు ఆర్పీ లను దూర ప్రాంతాలకు వెళ్ళాలని ఒత్తిడి చేస్తూ ఇబ్బందులు పెడుతున్నందున 114 మంది ఆర్పీ లు బి.ఎల్.ఓ లు గా విధులు నిర్వహించలేమని పేర్కొంటూ రాజీనామా చేయడం జరిగిందని, కనుక జిల్లా కలెక్టర్ గారు స్పందించి దూర ప్రాంతాలకు బి.ఎల్.ఓ లు గా ఆర్పీలను పంపకుండా దగ్గర ఉన్న ప్రాంతాలకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్పీ లు కోరుతున్నారు.



## పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధులకు వాక్సినేషన్ కార్యక్రమం.






**పెగడపల్లి, ఏప్రిల్ 09 ( చట్టం న్యూస్ ):** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల పరిధిలోని రాములపల్లి గ్రామంలో పశువులకు గాలి కుంటు వ్యాధులకు వాక్సినేషన్ శిబిరం.కార్యక్రమంలో సర్పంచ్ అమెరిశెట్టి లక్ష్మీనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్,పశు వైద్యురాలు డాక్టర్ హేమలత, పశు వైద్య సిబ్బంది ఉప సర్పంచ్ బాదినేని మధుకర్, వార్డు సభ్యులు పెద్దిరాజు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## శంకరపట్నం మండలం మొలంగూర్ ఎక్స్ రోడ్ వద్ద రోడ్డు ప్రమాదం

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఏప్రిల్ 9,( చట్టం బ్యూరో) :** బైక్ ను ఢీకొన్న లారి, కొత్తగట్టు మత్యగిరింద్ర. స్వామి ఆలయ డైరెక్టర్ మీసా రవీందర్ మృతి, చైర్మెన్ కోరం రాజిరెడ్డి కి తీవ్ర గాయాలు, ఆసుపత్రికి తరలింపు..



## నీలోజిపల్లిలో కత్తి పోట్ల కలకలం





**బోయిన్ పల్లి మండలం / ఏప్రిల్ 9 ,(చట్టం న్యూస్ ) :** బోయినపల్లి మండలం నీలోజిపల్లి లో గురువారం సాయంత్రం నీలోజిపల్లి గ్రామానికి చెందిన సింగిరెడ్డి వెంకటేష్ పై గుర్తు తెలియని వ్యక్తులు కత్తి తో దాడి చేయగా అడ్డు వచ్చిన అతని తల్లి పై కూడా కత్తి తో దాడి చేసినట్లు గ్రామస్థులు తెలిపారు.గమనించిన స్థానికులు తీవ్రంగా గాయపడిన ఇద్దరిని అంబులెన్స్ లో హాస్పిటల్ కి తరలించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు.వివరాలు తెలియాల్సి ఉంది

## తెలంగాణలో భవిష్యత్ బి ఆర్ ఎస్ దే

**బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లెంకల సత్యనారాయణ రెడ్డి**

**బోయిన్ పల్లి మండలం / ఏప్రిల్ 9,( చట్టం న్యూస్ ) ;** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను ఇచ్చిన విధంగా హామీలను నెరవేర్చడంలో తీవ్రంగా విఫలమైందని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ మార్కెట్ వ్యవసాయ కమిటీ చైర్మన్ లెంకల సత్యనారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేది బి ఆర్ ఎస్ ప్రభుత్వం అని అభివృద్ధి అనేది కేసీఆర్ తోనే సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బి ఆర్ ఎస్ నేతలు పాల్గొన్నారు.



# నిత్య జనగణమన నాలుగేండ్లు.

- పెరుగుతున్న దేశభక్తి భావం
- ఉత్సాహంగా పాల్గొంటున్న ప్రజలు



**పెగడపల్లి, ఏప్రిల్ 09 ( చట్టం న్యూస్ ) :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలోని శ్రీరాజ రాజేశ్వర స్వామి దేవస్థానం ఆలయ కమిటీ-గ్రామ పంచాయితీ పాలకవర్గం,సంయుక్త ఆధ్వర్యంలో,గత 4.సంవత్సరాల క్రితం శ్రీరామనవమి పర్వదినం తేది.10- ఏప్రిల్-2022.నుండి అంబేద్కర్ విగ్రహం కూడలిలో ప్రతిరోజు ఉ.8-45.ని//లకు నిర్వహిస్తున్న నిత్యజనగణ మన కార్యక్రమం నేటితో,విజయవంతంగా 4 సంవత్సరాలు పూర్తి చేసుకుని,5వ సంవత్సరములోనికి అడుగిడుచున్నాము.ఆరోజు నుండి నిరాటంకంగా నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ సర్పంచ్ తెలిపారు.కార్యక్రమంలో ఆటో యూనియన్,యూత్ సభ్యుల,దుకాణదారుల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించుచున్న,నిత్య జనగణ మన కార్యక్రమములో పాల్గొంటున్నారు.

# ABN పై వైసీపీ మహిళల ఆగ్రహ ర్యాలీ,పోలీసులకు ఫిర్యాదు



**శింగనమల,ఏప్రిల్ 09:(చట్టం) న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై, ముఖ్యంగా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరియు పార్టీ నాయకుల కుటుంబ సభ్యులపై వచ్చిన అనుచిత వ్యాఖ్యలపై వైసీపీ శ్రేణులు మండిపడ్డారు. ఈ వ్యాఖ్యలను ఖండిస్తూ మహిళా నాయకత్వం ముందుండి శింగనమలలో భారీ నిరసన ర్యాలీ చేపట్టింది. "చాదీచీ రాధాకృష్ణది జర్నలిజం కాదు... బ్రోకరిజమే" అంటూ ఘాటైన నినాదాలతో బస్టాండ్ సర్కిల్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. "ఆంధ్రజ్యోతి డౌన్ డౌన్", "రాధాకృష్ణ డౌన్ డౌన్" అంటూ నినాదాలు మార్మోగించుతూ రాష్ట్ర మహిళల గౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలపై వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్ గారి నాయకత్వంలో పార్టీ నాయకులు ఐక్యంగా ముందుకు వచ్చి,శింగనమల పోలీస్ స్టేషన్‌లో చాదీచీ రాధాకృష్ణతో పాటు సంబంధిత వ్యక్తులపై అధికారిక ఫిర్యాదు (కంప్లైంట్) సమర్పించారు. ఈ ఘటనపై తక్షణ చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా ప్రతినిధులు,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్,ఆరు మండలాల అధ్యక్షులు,అనుబంధ సంఘాల నాయకులు,పార్టీ కార్యకర్తలు,మహిళలు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా 8వ పోషన పక్వాడ కార్యక్రమం




**నార్పల ఏప్రిల్ 9,(చట్టం) న్యూస్ :** నార్పల మండలం నడిమి దొడ్డి గ్రామం 1వ అంగన్వాడీ కేంద్రం నందు 8వ పోషణ పక్వాడ కార్యక్రమం సిడిపిఓ భారతి గారి ఆదేశాల మేరకు ఐసిడిఎస్ సూపర్వైజర్ సునాలిని ఆధ్వర్యంలో ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ సునాలిని మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం పిల్లల అభివృద్ధిని కాపాడటం మరియు అనుబంధాలు,ఆటల వైపు పిల్లల దృష్టిని మళ్లించడం అన్నారు. ఈ నెల 9వ తేదీ నుండి 23వ తేదీ వరకు ప్రతి అంగన్వాడీ కేంద్రంలోనూ ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. పిల్లలు గర్భస్థ స్థితిలో నుండి రెండు సంవత్సరాల వరకు 80% మెదడు అభివృద్ధి చెందుతుందన్నారు. కనుక గర్భంతో ఉన్న తల్లి మొబైల్ స్క్రీన్ మరియు టీవీ వంటి స్క్రీన్ లకు దూరంగా ఉంటూ మంచి పాటలు,కథలు వినడం అలవాటు చేసుకుంటే గర్భంలో ఉన్న శిశువు మెదడు అభివృద్ధి చెందుతుందన్నారు. అదేవిధంగా జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలి పిల్లలకు ప్యాకేజ్డ్ ఫుడ్ మరియు ప్రాసెస్ ఫుడ్ తినిపించడం వలన వచ్చే నష్టాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లులు, కిషోర్ బాలికలు,అంగన్వాడి కార్యకర్తలు కళావతి,శ్రీదేవి, హెల్పర్లు శైలజా చిన్నక్క పాల్గొన్నారు.

## పోషణ పక్ష ప్రారంభ దినోత్సవం

**కొడిమ్యాల, ఏప్రిల్ 9(చట్టం) :** పోషణ పక్షంను పురస్కరించుకొని మండలంలోని నాచుపల్లి అంగన్వాడీ 2 కేంద్రంలో గురువారం పోషణ పక్షం ప్రారంభ దినోత్సవంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ హెచ్పీ తబస్సుం మాట్లాడుతూ..ప్రసూతి అనంతరం బిడ్డకు వెంటనే ముర్రుపాలు త్రాగించాలని, ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే త్రాగించాలని తల్లులకు సూచిస్తూ..ముర్రుపాల ప్రాముఖ్యతను గూర్చి సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అర్చన, ఆశ, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.





# పాక్‌ను ముందు పెట్టి అమెరికా నాటకం

### హోర్ముజ్ తెరుచుకునేలా కాల్పుల విరమణ

### లెబనాన్‌పై దాడులతో మళ్లీ పీటముడి

**న్యూఢిల్లీ,ఏప్రిల్9 :** 40 రోజుల పాటు కొనసాగిన యుద్ధానికి తెర దించుతూ అమెరికా, ఇరాన్ దేశాలు రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం చేసుకున్న సంగతి తెలిసిందే. పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో రెండు దేశాల మధ్య రాజీ కుదిరింది. రెండు దేశాల మధ్య రాజీ కుదర్చటాన్ని పాకిస్థాన్ గొప్పగా ప్రచారం చేసుకుంటోంది. తనను తాను శాంతిదూతగా చెప్పుకుంటోంది. ఇలాంటి సమయంలో బ్రిటన్‌కు చెందిన ది ఫైనాన్షియల్ టైమ్స్ న్యూస్ పేపర్ సంచలన కథనాన్ని ప్రచురించింది. ఆ కథనం ప్రకారం.. అమెరికా ఒత్తిడి కారణంగానే పాకిస్థాన్ మధ్యవర్తిత్వం చేయడానికి ముందుకు వచ్చింది. ఇరాన్, అమెరికాల మధ్య రాజీ కుదిరితే హోర్ముజ్ జలసంధి మళ్లీ తెరుచుకుంటుందని అమెరికా భావించింది. అందుకే ఇరాన్‌ను యుద్ధం ఆపేలా ఒప్పించమని పాకిస్థాన్‌ను కోరింది. గత కొన్ని వారాల నుంచి ట్రంప్ ప్రభుత్వం పాకిస్థాన్‌పై ఒత్తిడి పెంచింది. అమెరికా ఒత్తిడి కారణంగానే బలవంతంగా ఇరాన్‌తో చర్చలకు పాకిస్థాన్ ఒప్పుకుంది. ఎంతో కష్టం మీద ఇరాన్‌ను రాజీకి ఒప్పించింది. అమెరికాకు సంబంధించినంత వరకు పాకిస్థాన్ మధ్యవర్తి కాదు.. ఇరాన్‌తో సంధి చేసుకోవడానికి ఓ మార్గం మాత్రమేనని ది ఫైనాన్షియల్ టైమ్స్ తన కథనంలో పేర్కొంది. ఇజ్రాయెల్ కారణంగా అమెరికా, ఇరాన్ దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం విఫలం అయ్యేలా ఉంది. ఇజ్రాయెల్ లెబెనాన్‌పై మిస్సైల్ దాడులు చేసింది. ఈ దాడుల్లో 200 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో ఇరాన్ హోర్ముజ్ జలసంధిని మళ్లీ మూసి వేసింది. దీంతో ట్రంప్ ఆగ్రహానికి గురయ్యారు. గురువారం ది ట్రూత్‌లో ఓ పోస్టు పెట్టారు. 'అమెరికా ఈజ్ బ్యాక్. ఇప్పటికే బలహీనపడిన శత్రువును పూర్తిగా నిర్మూలించేందుకు సిద్ధంగా ఉన్నాం. హోర్ముజ్‌ను తెరవకపోతే దాడులు తప్పవు. ఒప్పందం కుదరకపోతే ఈసారి తీవ్రమైన దాడులు చేస్తాం. ఎన్నడూ లేని విధంగా ఇరాన్‌పై విరుచుకుపడతాం. ఇప్పటికే ఇరాన్ చుట్టూ అమెరికా బలగాలున్నాయి. అణ్వాయుధాలను ఇరాన్ వదలాల్సిందేనని రాసుకొచ్చారు. అయితే ఇరాన్ కూడా పట్టుదలగానే ఉంది. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులకు ప్రతిస్పందనగా ఇరాన్ మరోసారి హోర్ముజ్ జలసంధిని మూసివేసింది. అమెరికా, ఇరాన్‌లు బుధవారం రెండు వారాల కాల్పుల విరమణను ప్రకటించాయి. దీనిలో భాగంగా, ప్రపంచ ఇంధన సరఫరాలను పునరుద్ధరించేందుకు వీలుగా హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవడానికి ఇరాన్ అంగీకరించింది. అమెరికా తీసుకున్న నిర్ణయానికి ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు మద్దతు తెలిపారు. అయితే లెబనాన్‌తో కాల్పుల విరమణ ఉండదని చెప్పారు. లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు చేసింది. పది నిమిషాల వ్యవధిలో లెబనాన్‌లోని ప్రలు ప్రాంతాలపై సుమారు 100 ఎయిర్ స్ట్రైక్స్ చేసింది. ఈ దాడుల్లో దాదాపు 180 మంది ప్రాణాలు కోల్పోయినట్టు తెలుస్తోంది. 837 మంది గాయాల పాలయ్యారు. 1982 తర్వాత లెబనాన్‌పై జరిగిన అతిపెద్ద దాడి ఇదే కావడం గమనార్హం. లెబనాన్‌పై దాడులకు నిరసనగా ఇరాన్.. హోర్ముజ్ జలసంధిని తిరిగి మూసేసింది. మెరికా- ఇరాన్ మధ్య తాజాగా కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందంలో హిజ్బుల్లాను చేర్చలేదని పేర్కొంటూ, లెబనాన్‌లో ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న సైనిక చర్యకు ట్రంప్ మద్దతు తెలిపారు. 'లెబనాన్‌లో ఇజ్రాయెల్ సైనిక చర్యను ఒప్పందం నుంచి ఎందుకు మినహాయించార'ని ప్రశ్నించగా.. 'హిజ్బుల్లా కారణంగానే లెబనాన్‌ను ఒప్పందంలో చేర్చలేదు. అది కూడా త్వరలోనే పరిష్కారమవుతుంది. ఫర్వాలేదు' అని ట్రంప్ పేర్కొన్నారు.

# పాకిస్థాన్‌పై మాకు నమ్మకం లేదు

### ఇజ్రాయిల్ రాయబారి రూవెన్ అజార్ సంచలన వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,ఏప్రిల్9 :** అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందానికి ఇజ్రాయెల్ కూడా మద్దతు పలికిన సంగతి తెలిసిందే. అయితే ఈ ఒప్పందంలో మధ్యవర్తిత్వ పాత్ర పోషించిన పాకిస్థాన్‌పై తమకు నమ్మకం లేదని ఆ దేశ రాయబారి పేర్కొన్నారు. భారత్‌లోని ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్ తాజాగా మాట్లాడుతూ.. శాంతి చర్చల్లో పాక్ పాత్రపై సందేహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్‌ను తాము విశ్వసించలేమని, అమెరికా తన స్వప్రయోజనాల కోసం ఆ దేశాన్ని మధ్యవర్తిగా ఉపయోగించు కోవాలని నిర్ణయించుకుందని తాను భావిస్తున్నట్టు అజార్ పేర్కొన్నారు. ఏదేమైనా ఇరాన్‌లో తాము అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు అమెరికాతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే అమెరికా-మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందానికి ఇజ్రాయెల్ మద్దతు ఇస్తోందన్నారు. కాల్పుల విరమణ ఒప్పందం ఇరాన్ వరకే పరిమితం అని, లెబనాన్‌పై తమ దాడులు కొనసాగుతాయని ఇజ్రాయెల్ రాయబారి వెల్లడించారు. ఇరాన్‌పై జరిపిన ఆపరేషన్‌కు, లెబనాన్‌కు ఎలాంటి సంబంధమూ లేదని తెలిపారు. దక్షిణ లెబనాన్ ప్రాంతం నుంచి హెజ్‌బొల్లా మౌలిక సదుపాయాలను పూర్తిగా తొలగించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

# నెతన్యాహూకు స్వదేశంలో తీవ్ర వ్యతిరేకత

### కాల్పుల విరమణ ..రాజకీయ వైఫల్యం

### ప్రధాన ప్రతిపక్ష నాయకుడు యైర్ లాపిడ్ విమర్శలు

టెలిఅవీవ్,ఏప్రిల్9 : యుద్ధ లక్ష్యాలను సాధించడంలో ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు విఫలమయ్యారని ఇజ్రాయెల్ ప్రతిపక్ష నాయకులు విమర్శలు గుప్పించారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని తీవ్రంగా విమర్శించారు. ఇజ్రాయెల్ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు యైర్ లాపిడ్.. కాల్పుల విరమణ ఒప్పందాన్ని, ప్రధాని బెంజమిన్ నెతన్యాహును ఆక్షేపించారు. ఇరాన్‌తో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని రాజకీయ వైఫల్యంగా అభివర్ణించారు. యుద్ధ లక్ష్యాలను సాధించడంలో నెతన్యాహు తీవ్రంగా విఫలమయ్యారని, ఆయన తీసుకున్న నిర్ణయాలు దేశ భద్రతకు ప్రమాదకరమని యైర్ లాపిడ్ పేర్కొన్నారు. 'మన చరిత్రలో ఇంతటి రాజకీయ విపత్తు ఎన్నడూ జరగలేదు. అహంకారం, నిర్లక్ష్యం, వ్యూహాత్మక ప్రణాళిక లేకపోవడం వల్ల నెతన్యాహు కలిగించిన రాజకీయ, వ్యూహాత్మక నష్టాన్ని పూడ్చడానికి మనకు సంవత్సరాలు పడుతుంది' అని ట్వీట్ చేశారు. సైన్యం తమకు అప్పగించిన పనులన్నీ పూర్తి చేసిందని, ప్రజలు కూడా అద్భుతమైన స్థైర్యాన్ని ప్రదర్శించారని, అయితే నెతన్యాహు రాజకీయంగా, వ్యూహాత్మకంగా విఫలమయ్యారని విమర్శించారు. తాను నిర్దేశిరచుకున్న లక్ష్యాలలో దేనినీ నెతన్యాహు సాధించలేకపోయారన్నారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని నిర్మూలించడం లేదా తీవ్రంగా దెబ్బతీయడాన్ని నెతన్యాహు యుద్ధానికి ప్రధాన లక్ష్యంగా నిర్దేశిరచారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని ఇజ్రాయెల్‌కు అస్తిత్వ ముప్పుగా అభివర్ణించారు. ఇరాన్ బాలిస్టిక్ క్షిపణి సామర్థ్యాలను నిర్వీర్యం చేయాలని, ఇరాన్ పాలనను బలహీనపరచాలని, దాని మిత్ర బృందాల నెట్‌వర్క్‌ను లక్ష్యంగా చేసుకోవాలని నెతన్యాహు లక్ష్యాలుగా పెట్టుకున్నారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించడంలో నెతన్యాహు దారుణంగా విఫలమయ్యారని మాజీ ప్రధాని నాఫ్తాలి బెన్నెట్ విమర్శించారు. 'నాయకత్వం మనకు భ్రమలు కల్పించింది. వారి వాగ్దానాలన్నీ ఈ రాత్రి మన మొహం మీదే పేలిపోయాయి' అని బెన్నెట్ ట్వీట్ చేశారు. ఈ ఒప్పందం రాబోయే సంవత్సరాల పాటు ఇజ్రాయెల్ భద్రతను ప్రమాదంలో పడేసే ఒక సంపూర్ణ వైఫల్యం అని అభివర్ణించారు.

# తల్లిదండ్రులను చూసుకునే బాధ్యత పిల్లలదే

### మంత్రి సీతక్క వ్యాఖ్యలు

**మహబూబాబాద్,ఏప్రిల్9** : తల్లిదండ్రులను వృద్ధాప్యంలో ప్రేమగా చూసుకోవడం పిల్లల బాధ్యత అని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. సమాజంలో వృద్ధుల పట్ల గౌరవం, ఆదరణ పెరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గురువారం మహబూబాబాద్‌లో మంత్రి సీతక్క పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మీడియాతో మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులు, పాలిచ్చే తల్లులకు అందించే పౌష్టికాహార పంపిణీని కచ్చితంగా పర్యవేక్షించేందుకు స్మార్ట్ ఫోన్లు రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేశామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన యాప్ ద్వారా లబ్దిదారుల వివరాలు, ఆహార పంపిణీ వివరాలు నమోదు చేసి పారదర్శకత పెంచుతామని చెప్పుకొచ్చారు. ఆరేళ్లలోపు పిల్లలు, గర్భిణులు, బాలింతల్లో పోషకాహార లోపాన్ని తగ్గించడం తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# రేవంత్ కన్నా..కెసిఆర్ పాలనే బెటర్

- **నష్టపోయిన ప్రతి రైతును ఆదుకున్న కెసిఆర్**
- **తెలంగాణ ఏర్పాటు కెసిఆర్ వల్లనే సాకారమయ్యింది**
- **జాయతీయ స్థాయిలో బిజెపి..రాష్ట్రంలో కెసిఆర్ బెటర్**
- **కాంగ్రెస్ పాలన చూశాక బిఆర్‌ఎస్ నయమన్న భావనలో ప్రజలు**
- **మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు**
- **బిఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు ప్రకటన**



**జగిత్యాల,ఏప్రిల్9** : రేవంత్ రెడ్డి పాలన కంటే కేసీఆర్ పాలన బాగుందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను త్వరలోనే బీఆర్‌ఎస్ పార్టీలో చేరబోతున్నట్లు స్పష్టం చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... నష్టపోయిన ప్రతి రైతును గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఆదుకుందని ప్రశంసించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోతోందని విమర్శించారు. ఉద్యోగులు, నిరుద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ప్రజలు ఆశించిన పాలన రాలేదని జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు. రేవంత్ పాలన చూసిన తర్వాత కేసీఆర్ పాలనే బాగుందని ప్రజలు భావిస్తున్నారని చెప్పారు. జాతీయ స్థాయిలో బీజేపీ బెటర్ అని.. రాష్ట్ర స్థాయిలో కేసీఆర్ మెరుగైన నాయకుడని అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కేసీఆర్ వల్లే సాధ్యమైందని గుర్తు చేశారు. జీవన్ రెడ్డి వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఇదిలావుంటే 13న జగిత్యాలలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో జీవన్ రెడ్డి బీఆర్‌ఎస్‌లో చేరే అవకాశం ఉందని సమాచారం. కేటీఆర్ జగిత్యాలలో జీవన్ రెడ్డి నివాసానికి వెళ్లి పార్టీలోకి అధికారికంగా ఆహ్వానించనున్నారు. జీవన్ రెడ్డి గతంలో కాంగ్రెస్‌లో సీనియర్ నాయకుడిగా, మంత్రిగా పని చేశారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హైదరాబాద్ నుంచి జగిత్యాలకు బయల్దేరారు. ఇటీవలే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డిని ఆయన నివాసంలో కలవనున్నారు. ఈ సందర్భంగా జగిత్యాల శివారులో బీఆర్‌ఎస్ శ్రేణులు కేటీఆర్‌కు స్వాగతం పలకున్నాయి. అక్కడి నుంచి బైక్ ర్యాలీతో జీవన్ రెడ్డి నివాసానికి రానున్నారు. కేటీఆర్ రాకతో జీవన్ రెడ్డి నివాసంతో పాటు జగిత్యాల పట్టణం గులాబీమయంగా మారింది. కాగా, కేటీఆర్‌తో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కీలక నాయకులు సైతం జీవన్‌రెడ్డి ఇంటికి రానున్నారు. రాష్ట్ర రాజకీయాలపై చర్చించిన అనంతరం ఆయనను పార్టీలోకి లాంఛనంగా కేటీఆర్ ఆహ్వానించనునున్నారు. 1984లో కాంగ్రెస్ పార్టీలో చేరిన జీవన్‌రెడ్డి నలభై మూడేండ్లుగా ఉత్తర తెలంగాణలోనే కీలకమైన నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన జీవన్‌రెడ్డి మూడుసార్లు రాష్ట్ర మంత్రిగా పనిచేశారు. 2014లో తెలంగాణ అవతరించిన తర్వాత ఉత్తర తెలంగాణ జిల్లాల నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన ఏకైక ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు. 2018లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి పాలైన జీవన్‌రెడ్డి 2019లో పట్టభద్రుల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా గెలిచి శాసన మండలిలో ఏకైక కాంగ్రెస్ సభ్యుడిగా కొనసాగారు. జగిత్యాల నుంచి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన డాక్టర్ సంజయ్‌కుమార్‌ను సీఎం రేవంత్‌రెడ్డి పార్టీలో చేర్చుకోవడంతో జీవన్‌రెడ్డి తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. జీవన్‌రెడ్డి వర్గానికి ప్రాధాన్యత తగ్గిపోవడం, నామినేటెడ్ పదవుల కోసం ప్రతిపాదించిన వారికి పదవులను ఇవ్వకుండా ఎమ్మెల్యే సూచించిన వ్యక్తులకు ఇవ్వడం, ప్రధాన అనుచరుల్లో ఒకరు దారుణహత్యకు గురికావడంతో జీవన్‌రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో జగిత్యాల, రాయికల్ పట్టణాల్లో జీవన్‌రెడ్డి వర్గానికి చెందిన వారిని కాంగ్రెస్ పక్కన పెట్టడంతో తీవ్ర ఆవేదనకు లోనైన జీవన్‌రెడ్డి గత నెల 25న కార్యకర్తలు, నాయకుల సమక్షంలో కాంగ్రెస్‌కు రాజీనామా చేశారు.

# ఎమ్మెల్యే పల్లాను బురిడీ కట్టించిన సైబర్ నేరగాడు

### కేంద్ర పథకం చెప్పి లక్ష రూపాయాలు లూటీ

### పోలీసులను ఆశ్రయించిన జనగామ ఎమ్మెల్యే

**జనగామ,ఏప్రిల్9** : ఇప్పటి వరకు అనేకమందిని బురిడీ కొట్టించిన సైబర్ నేరగాళ్లు తాజాగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సైబర్ నేరస్థుడి చేతిలో మోసపోయారు. ఆయన నుంచి ఓ సైబర్ నేరస్థుడు రూ.లక్ష కొట్టేశాడు. ఈనెల 5న హైదరాబాద్‌లో ఉన్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డికి ఓ అపరిచిత వ్యక్తి ఫోన్ చేసి.. తాను ఫైనాన్స్ అడిషనల్ సెక్రటరీ అంటూ పరిచయం చేసుకున్నాడు. ఓ కేంద్ర ప్రభుత్వ పథకం ద్వారా నిరుద్యోగ యువతకు రూ.10 లక్షల వరకు రుణాలు ఇచ్చే అవకాశం ఉందని ఎమ్మెల్యేకు చెప్పాడు. దీనికిగాను ఒక్కొక్కరికి రూ.2500 చెల్లించాలని నమ్మబలికాడు. దీంతో తన నియోజకవర్గంలోని యువతకు ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో సదరు అపరిచిత వ్యక్తికి ఎమ్మెల్యే పల్లా.. రూ.లక్ష ఫోన్ పే చేశారు. ఆ తర్వాత ఫైనాన్స్ అడిషనల్ సెక్రటరీకి ఫోన్ చేసి డబ్బులు వచ్చాయా? అని అడిగారు. డబ్బులు రాలేదని ఆయన సమాధానం చెప్పడంతోపాటు అసలు తాను ఫోన్ చేయలేదని తెలిపారు. దీంతో మోసపోయినట్లు గుర్తించిన ఎమ్మెల్యే పల్లా.. జూబ్లీహిల్స్ పీఎస్ సైబర్ క్రైమ్ విభాగంలో ఫిర్యాదు చేశారు.

ఈ రకంగా బీఆర్‌ఎస్ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సైబర్ నేరగాళ్ల బారిన పడటం ఇప్పుడు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. స్వయంగా ఒక ప్రజాప్రతినిధిని, అది కూడా ప్రభుత్వ ఉన్నతాధికారి పేరుతో సైబర్ నేరగాళ్లు బురిడీ కొట్టించారు. సైబర్ కేటుగాళ్లు ఇప్పుడు కేవలం సామాన్యులనే కాకుండా, అత్యున్నత పదవుల్లో ఉన్న వారిని కూడా లక్ష్యంగా చేసుకుంటున్నారని ఈ ఘటన స్పష్టం చేస్తోంది. ఎమ్మెల్యే వంటి బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వారే మోసపోయారంటే, సామాన్యులు ఎంత అప్రమత్తంగా ఉండాలో ఈ ఘటన ద్వారా అర్థం చేసుకోవచ్చు. సైబర్ నేరాల పట్ల అవగాహన పెంచుకోవడమే దీనికి ఏకైక పరిష్కారమని పలువురు చెబుతున్నారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి ఓ గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి, తనను తాను తెలంగాణ ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ అడిషనల్ సెక్రటరీ అనంతరామిరెడ్డిగా పరిచయం చేసుకున్నాడు. ప్రభుత్వ యంత్రాంగంలో కీలక పదవిలో ఉన్న వ్యక్తిగా నమ్మించడంతో ఎమ్మెల్యే సదరు వ్యక్తి మాటలను విశ్వసించారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన 'వికసిత్ భారత్' పథకం కింద ఒక్కొక్కరికి రూ.10 లక్షల వరకు రుణాలు ఇస్తామని నిందితుడు నమ్మించాడు. నియోజకవర్గంలో 40 మంది అర్హులైన లబ్దిదారుల జాబితాను పంపాలని, దరఖాస్తుకు ఈరోజే చివరి రోజని ఎమ్మెల్యేపై ఒత్తిడి పెంచాడు. ఒక్కో దరఖాస్తు ప్రాసెసింగ్ ఫీజు కింద రూ.2,500ల చొప్పున, మొత్తం 40 మందికి కలిపి రూ. లక్ష తక్షణమే ఫోన్ పే చేయాలని కోరాడు. ప్రజలకు మేలు జరుగుతుందనే ఉద్దేశంతో ఎమ్మెల్యే గంట వ్యవధిలోనే ఆ లక్ష రూపాయలను నిందితుడు చెప్పిన నంబర్‌కు బదిలీ చేశారు.

డబ్బులు పంపిన తర్వాత సదరు వ్యక్తి నుంచి ఎలాంటి స్పందన రాలేదు. దీంతో అనుమానం వచ్చి ఆరా తీయగా అది నకిలీ కాల్ అని తెలియడంతో ఎమ్మెల్యే జూబ్లీహిల్స్ పోలీసులను ఆశ్రయించారు. సైబర్ నిందితులపై ఈ క్రింది సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కేసులు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. ఉన్నతాధికారుల పేర్లతో ఫోన్ కాల్స్ వచ్చినప్పుడు, వెంటనే నగదు బదిలీ చేయకుండా సంబంధిత శాఖల ద్వారా క్రాస్ చెక్ చేసుకోవాలని పోలీసులు సూచించారు. ఏ ప్రభుత్వ పథకానికి కూడా వ్యక్తిగత ఫోన్ పే నంబర్లకు డబ్బులు పంపాలని అధికారులు కోరారని అన్నారు. చెల్లింపులు ఎప్పుడూ అధికారిక పోర్టల్స్ లేదా చలాన్ల ద్వారానే జరుగుతాయని తెలిపారు. ఇలాంటి అనుమానాస్పద కాల్స్ వస్తే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేసి సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

# నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం

### రాజకీయాల్లో నిఖార్సయిన నేత జీవన్‌రెడ్డిని ప్రశంసించిన కెటిఆర్ జగిత్యాలలో జీవన్‌తో భేటీ



జగిత్యాల,ఏప్రిల్9 : ఇటీవలే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డిని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జగిత్యాలలోని నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డిని కేటీఆర్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్, జీవన్ రెడ్డికి దశాబ్దాలకుపైగా పరస్పర గౌరవం, స్నేహం ఎప్పడి నుంచో ఉంది. రెండు సందర్భాల్లో నా కండ్ల ముందు జరిగినయ్ గుర్తొస్తున్నాయన్నారు. 2014 జూన్ 2న కేసీఆర్ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత జిల్లాల్లో వారి మొట్టమొదటి అధికారిక ప్రకటన ఉమ్మడి కరీంనగర్ జిల్లాతోనే మొదలైంది. ఆ రోజు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఒక ఆడిటోరియంలో మీటింగ్ జరిగింది. జీవన్ రెడ్డి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న సీనియర్ నాయకుడు, ప్రతిపక్షానికి సంబంధించిన శాసనసభ్యులు.. కానీ కేసీఆర్ స్వయంగా ముందు జీవన్ రెడ్డికి మైక్ ఇవ్వండి అని చెప్పివారి మైక్ అందిస్తే వారు నేరుగా అభినందనలు చెప్పి జగిత్యాల ప్రజల తరపున నేను మిమ్మల్ని ఒకటి అడగ దలచుకున్నా.. బోర్నపల్లి గ్రామానికి సంబంధించి ఒక బ్రిడ్జి కావాలని ఒక్క మాట చిన్నగా అడిగారు. అప్పుడే మేం కొత్తగా మంత్రులైనం. కేసీఆర్ ఎట్లా స్పందిస్తరు చూస్తా ఉన్నం. సాధారణంగా చూస్తాం.. పరిశీలిస్తాం. అని చెప్పొచ్చు. జీవన్ రెడ్డి మీదున్న గౌరవం, ప్రేమ ఎట్లాంటిదంటే.. కేసీఆర్ రూ.70 కోట్ల బ్రిడ్జిని అక్కడికక్కడే మంజూరు చేసి కరీంనగర్ జిల్లాలోనే మొట్టమొదటి మంజూరు చేసిన బ్రిడ్జిని ఇచ్చారన్నారు.. 2014 ఎన్నికల ముందు కేసీఆర్ జీవన్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించారు. జీవన్ రెడ్డి నిబద్ధత గల నాయకుడు.. కాంగ్రెస్‌లోనే కొనసాగారు. అసెంబ్లీలో ఎప్పుడూ ప్రజా సమస్యల గురించి ముఖ్యంగా రైతుల చాలా గట్టిగా మాట్లాడే నాయకుడు. జగిత్యాల జిల్లాలో నిజాం షుగర్స్ చాలా ముఖ్యమైనదని.. దాన్ని ఖచ్చితంగా తెరిపించాల్సిందేనని విద్యాసాగర్ రావు, జీవన్ రెడ్డి ఇద్దరూ కొట్లాడేవారు. షుగర్ ఫ్యాక్టరీని ఖచ్చితంగా తెరిపించాల్సిందే.. మేం కూడా మాటిస్తున్నాం. కానీ పక్కనే ఉన్న మహారాష్ట్రలో సహకార వ్యవస్థలో అక్కడి షుగర్ మిల్లులు చాలా బ్రహ్మాండంగా నడుస్తున్నయ్. టెస్కాబ్ చైర్మన్, మాజీ అధ్యక్షుడు రవిందర్ రావు కూడా ఇక్కడే ఉన్నరు. అట్లా కో ఆపరేటివ్ వ్యవస్థను బాగు చేస్తే బాగుంటది జీవన్ రెడ్డి గారు ఒకవేళ మీకు కావాలనుకుంటే ప్రభుత్వం నుంచి రూ.250 నుంచి 300 కోట్లు పెట్టేందుకు కూడా మేం సిద్ధంగా ఉన్నామని.. అవసరమైత మీరే దానికి చైర్మన్‌గా ఉండండి.. అని చెప్పి నిండు శాసనసభలో కేసీఆర్ ఆనాడు జీవన్ రెడ్డిగారికి ఎలాంటి భేషజానికి పోకుండా ఓపెన్‌గా చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు. అంతకుముందు జగిత్యాల శివారులో బీఆర్‌ఎస్ శ్రేణులు కేటీఆర్‌కు స్వాగతం పలికాయి. అక్కడి నుంచి బైక్ ర్యాలీతో జీవన్ రెడ్డి నివాసానికి చేరుకున్నారు. కేటీఆర్ రాకతో జీవన్ రెడ్డి నివాసంతో పాటు జగిత్యాల పట్టణం గులాబీమయంగా మారింది.

# జూన్ 2నుంచి స్కూల్ విద్యార్థులకు అల్పాహారం

### ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం

### డిప్యూటి సిఎం భట్టి విక్రామర్క వెల్లడి

**ఖమ్మం,ఏప్రిల్9** : కేసీఆర్ హయాంలోని పదేళ్లు వనరులు దోపిడీకి గురికావటం వల్ల తెలంగాణలో అభివృద్ధి జరగలేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. విద్య ద్వారానే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. గురువారం ఎర్రుపాలెంలో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. అక్షరమే ఆయుధంగా ప్రతి విద్యార్థి ఎదగాలని ఆకాంక్షించారు. జూన్ 2వ తేదీ నుంచి విద్యార్థులకు అల్పాహార పథకం అమల్లోకి తీసుకువస్తామని తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తామని వివరించారు. ప్రతి బిడ్డకు ఉచితంగా మెరుగైన విద్య అందిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో 100 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు శ్రీకారం చుడతామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మధిర నియోజకవర్గ రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రణాళిక బద్దంగా కృషి చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రైతులు ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఎన్నెస్పీ ఆయకట్టు పరిధిలో చివరి భూములకు సాగునీరు అందించాలన్నదే తన సంకల్పమని తెలిపారు. రూ.36 కోట్లతో కట్టలేరు కాలువల మరమ్మతులను చేపట్టామని అన్నారు. ఎన్నెస్పీ కెనాల్ మూడవ జోన్ పరిధిలో ఉన్న భూములను రెండవ జోన్ కిందకు తీసుకువచ్చి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందజేస్తున్నామని వివరించారు. బీఆర్‌ఎస్ హయాంలో సీతారామ ప్రాజెక్ట్‌ను గాలికొదిలేశారని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సీతారామకు నిధులు కేటాయించి పనులు పూర్తి చేయిస్తున్నామని స్పష్టం చేశారు. వ్యవసాయం, పరిశ్రమలు, విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ తీసుకువస్తున్నామని.. ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం జరుగుతోందన్నారు. మధిర నియోజకవర్గంలో రహదారుల



నిర్మాణం జరుగుతోందని చెప్పారు. కట్టలేరు ప్రాజెక్టు పనులను శరవేగంగా పూర్తి చేయాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు.

# మల్యాల జే.వీ.ఆర్ హార్టికల్చర్ సెంటర్‌లో వంద శాతం హెల్మెట్ వినియోగం అమలుపై ఇన్‌స్టిట్యూట్ హెడ్ & సీనియర్ సైంటిస్ట్ ప్రశాంత్‌కు అభినందనలు తెలిపిన జిల్లా ఎస్పీ

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 09,(చట్టం న్యూస్) :** మహబూబాబాద్ జిల్లా పరిధిలోని మల్యాల గ్రామంలోని జే.వీ.ఆర్ హార్టికల్చర్ సెంటర్‌లో ద్విచక్ర వాహనదారులందరికీ హెల్మెట్ ధరించడం వంద శాతం తప్పనిసరి చేస్తూ అమలు చేస్తున్న విధానం ఎంతో ప్రశంసనీయమని జిల్లా ఎస్పీ డా.శబరీష్ అన్నారు.రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టం తగ్గించేందుకు హెల్మెట్ వినియోగం అత్యంత కీలకమని తెలియజేస్తూ, ఇన్‌స్టిట్యూట్ హెడ్ ఽ సీనియర్ సైంటిస్ట్ డా. ప్రశాంత్ స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఈ నియమాన్ని కట్టుదిట్టంగా అమలు చేయడం ఒక ఆదర్శప్రాయమైన చర్యగా అభివర్ణించారు.ఈ నిర్ణయం ద్వారా అక్కడ పనిచేసే సిబ్బంది మరియు సందర్శకుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెరిగి,హెల్మెట్ వినియోగం ఒక అలవాటుగా మారుతుందని తెలిపారు. మహబూబాబాద్ జిల్లాఎస్పీ సూచనలమేరకు కురవి ఎస్.ఐ సతీష్,జే.వీ.ఆర్ హార్టికల్చర్ సెంటర్ ఇన్‌స్టిట్యూట్ హెడ్ ఽ సీనియర్ సైంటిస్ట్ ప్రశాంత్‌ను జిల్లా పోలీసు శాఖ తరఫున శాలువా కప్పి సన్మానించడం జరిగింది. జిల్లాలోని ఇతర సంస్థలు, కార్యాలయాలు కూడా ఇదే విధానాన్ని అనుసరించాలని ఎస్పీ పిలుపునిచ్చారు. అలాగే,అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాలలు కూడా ఇలాంటి నిర్ణయాలు తీసుకుని హెల్మెట్ వినియోగాన్ని తప్పనిసరి చేసే దిశగా ముందుకు వస్తే సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని ఆయన సూచించారు.ప్రజల ప్రాణరక్షణ కోసం ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని జిల్లా ఎస్పీ సూచించారు.

---------



# 14వ తేదీన అంబేద్కర్ జయంతి వేడుకలు

- **జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
- **ఐడీఓసీలో జయంతి వేడుకల పోస్టర్ల ఆవిష్కరణ**

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఏప్రిల్ 9,( చట్టం బ్యూరో) :** ఈ నెల 14వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించను న్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఈ నెల 14వ తేదీన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించనున్న సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జయంతి వేడుకల పోస్టర్లను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, హౌసింగ్ పీడీ వెంకట మాధవరావుతో కలిసి ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఈ నెల 14వ తేదీన రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి వద్ద ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించను న్నామని తెలిపారు. జయంతి వేడుకలకు వివిధ సంఘాల ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.



# ఇంటర్ ఫలితాల ప్రకటనపై దుష్ప్రచారాలు

## వదంతులు నమ్మవద్దన్న తెలంగాణ ఇంటర్ బోర్డు

హైదరాబాద్,ఏప్రిల్ 9 : తెలంగాణ ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలు ఆలస్యం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయని సోషల్ మీడియాలో తెగ వార్తలు వస్తున్నాయి. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రులు అయోమయంలో పడ్డారు. తాజాగా, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ప్రచారాన్ని తెలంగాణ విద్యాశాఖ ఖండించింది. ఈ ప్రచారం అసత్యం, అందులో ఎలాంటి వాస్తవం లేదని తెలిపింది. ఇంటర్ ఫలితాలు ప్రకటన నిర్ణీత షెడ్యూల్ ప్రకారమే విడుదలవుతాయని విద్యాశాఖ స్పష్టం చేసింది. గతంలో ఇంటర్ ఫలితాలు ఏప్రిల్ మొదటి వారంలో రిలీజ్ కాలేదన్న విషయం గుర్తు చేసింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ 'ఫ్యాక్ట్‌చెక్' విభాగం 'ఎక్స్' వేదికగా ఒక పోస్ట్ పెట్టింది. గతంలో ఇంటర్ ఫలితాలు విడుదలైన తేదీలు.. 2014 మే 3, 2015 - ఏప్రిల్ 22, 2016 - ఏప్రిల్ 22, 2017 - ఏప్రిల్ 16, 2018 - ఏప్రిల్ 13, 2019 -ఏప్రిల్ 18, 2020 - జూన్ 18 (కోవిడ్ కారణంగా అందరినీ పాస్ చేయటం జరిగింది), 2021-జూన్ 28 (కోవిడ్ కారణంగా అందరినీ పాస్ చేయటం జరిగింది), 2022 - జూన్ 28, 2023 - మే 9, 2024 - ఏప్రిల్ 24, 2025 -ఏప్రిల్ 22 ప్రకటించారు' అని పోస్ట్ చేశారు. ఇక జవాబు పత్రాల మూల్యాంకనం, ఇతర అంశాలను బట్టి ఫలితాల విడుదల అయ్యే తేదీలు ప్రతి ఏటా మారుతుంటాయి. అదే విధంగా, ఈ సంవత్సరం కూడా కొనసాగుతుంది. మూల్యాంకన సమయాన్ని బట్టి, ఫలితాల విడుదల ప్రకటన చేస్తారు. ఇంటర్మీడియట్ ఫలితాల విషయంలో విద్యార్థులు, తల్లిదండ్రులు కూడా విద్యాశాఖ ఇచ్చే అధికారిక సమాచారాన్ని మాత్రమే నమ్మాలని కోరుతున్నాము. సామాజిక మాధ్యమాలలో ప్రచారమయ్యే తప్పుడు వార్తలను నమ్మ వద్దని తెలంగాణ ప్రభుత్వం విద్యాశాఖ పేర్కొంది.

# లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఆర్ఐ

పెద్దపల్లి జిల్లాలోని అంతర్గాం మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ సెదంక శ్రీమాన్ లంచం తీసుకుంటూ ఏసీబీఅధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. భూభారతి చట్టం, 2025 ప్రకారం, ఫిర్యాదుదారు తల్లికి చెందిన భూమికి సంబంధించి క్షేత్రస్థాయి విచారణ నిర్వహించి నివేదికను తహసీల్దార్‌కు పంపించాలని ఆర్ఐను కోరగా అందుకు లంచం డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. గురువారం తహసీల్ కార్యాలయం లో రూ.10 వేలు లంచం తీసుకుంటుండగా కరీంనగర్ యూనిట్‌కు చెందిన ఏసీబీ అధికారులకు చిక్కాడు. అతడిపై కేసు నమోదు చేసి కరీంనగర్ ఏసీబీ కోర్టులో హాజరు పర్చామని అధికారులు వివరించారు.

# జీవన్ రెడ్డి పార్టీని వీడడం దురదృష్టకరం

## అధిష్ఠానం పిలిచిచర్చిస్తే బాగుండేది: జగ్గారెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్ 9 :** సీనియర్ నాయకుడు టి.జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడడం బాధాకరమని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరడం ఖాయమవ్వడంతో ఢిల్లీ నాయకత్వం చొరవ చూపి ఉంటే సమస్య పరిష్కారమయ్యేదని జగ్గారెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. పార్టీ ఫిరాంపులపై కాంగ్రెస్ వైఖరిని ఖండిస్తూ వచ్చిన ఆయన గులాబీ జెండా కప్పుకోనున్న నేపథ్యంలో జగ్గారెడ్డి ఏఐసీసీ స్థాయిలో చర్చ అవసరమని పేర్కొన్నారు. జగిత్యాల సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి కాంగ్రెస్ వీడడంపై ఆ పార్టీ సీనియర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మాట్లాడుతూ సోనియా గాంధీ, రాహుల్ గాంధీ కుటుంబానికి, కాంగ్రెస్ పార్టీకి విధేయుడుగా ఉన్న జీవన్ రెడ్డి పార్టీని వీడడం బాధాకరం అని పేర్కొన్నాడు. కీలక నేత దూరమవ్వడంపై స్పందించిన ఆయన అంతర్గతంగా ఏం జరుగుతుందో ఏఐసీసి స్థాయిలో చెక్ చేసుకొని ఉండాల్సింది అని తెలిపారు.కొన్ని రోజులుగా కాంగ్రెస్ పార్టీ తీరుతో అసంతృప్తిగా ఉన్న జీవన్ రెడ్డితో నేరుగా ఢిల్లీ నాయకత్వమే మాట్లాడి.. నేరుగా రంగం లోకి దిగి సమస్యను పరిష్కరించి ఉంటే బాగుండేది అని ఆయన వెల్లడించారు. అయితే.. ఇది తన వ్యక్తిగత అభిప్రాయమని జగ్గారెడ్డి తెలిపారు. జీవన్ రెడ్డి పార్టీ మారడానికి గల కారణాలను బహిరంగగా మీడియాతో చెప్పలేమని.. అంతర్గతంగా పార్టీలో చర్చిస్తామని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

# 11 రోజుల్లో రెట్టింపు డబ్బు

## డాక్టర్‌ను బురిడీ కొట్టించిన సైబర్ నేరగాళ్లు

## ఏకంగా రూ.12.31 కోట్లు దోచేసిన దుండగులు

**పుణె,ఏప్రిల్ 9 :** పుణెలో 75 ఏళ్ల వైద్యుడు సైబర్ మోసగాళ్ల చేతిలో భారీ దోపిడీకి గురయ్యారు. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టడం ద్వారా 11 రోజుల్లో డబ్బు రెట్టింపు అవుతుందంటూ దుండగులు నమ్మించి అతడి నుంచి ఏకంగా రూ.12.31 కోట్లు దోచేశారు. చివరికి మోసపోయానని తెలుసుకున్న ఆ వృద్ధుడు లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయించడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. మీ వద్ద ఉన్న డబ్బుని పెట్టుబడి పెడితే 11 రోజుల్లో రూ.54 కోట్లు చేస్తామని సైబర్ నేరగాళ్లు ఓ వైద్యుడిని నమ్మించారు. డబ్బుపై అత్యాశతో వారు పంపిన వివిధ బ్యాంకు ఖాతాలకు అతడు ఎనిమిది విడతలుగా డబ్బును బదిలీ చేశారు. ఇదంతా జనవరిలోనే మొదలైంది. 'మీరు స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెడితే ఆ మొత్తానికి రెండితల లాభాలు వస్తాయి' అంటూ ఓ గుర్తు తెలియని నంబరు నుంచి బాధితుడి మొబైల్ ఫోన్‌కి ఈ ఏడాది జనవరిలోనే మెసేజ్ వచ్చింది. దీనిపై బాధితుడు ఆసక్తి చూపడంతో సైబర్ నేరగాళ్లు అతడిని అనే వాట్సప్ గ్రూప్‌లో చేర్చారు. నిందితులంతా స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెడితే ఎలాంటి లాభాలు పొందొచ్చనే అంశాలపై ఆ గ్రూప్‌లో చర్చించేవారు. దీంతో బాధితుడికి వారిపై నమ్మకం కుదిరింది. వారు చెప్పిన సలహాలు, సూచనలు పాటిస్తే కేవలం 11 రోజుల్లోనే డబ్బు రెట్టింపు అవుతుందని పదే పదే చెప్పేవారని పోలీసులు పేర్కొన్నారు. సైబర్ మోసగాళ్ల వలకు చిక్కిన ఆ వైద్యుడికి అంతర్జాతీయ ట్రేడింగ్ కంపెనీని పోలిన ఓ మోసపూరిత యాప్ లింక్‌ని పంపించి అందులో వ్యక్తిగత వివరాలను నమోదు చేయాలని సూచించారు. దీంతో బాధితుడు మార్చి 7 నుంచి 18 మధ్య మొత్తంగా రూ.12.31 కోట్లు బదిలీ చేశాడు. నకిలీ యాప్‌లో లాభాలు వచ్చాయంటూ, నగదు రెట్టింపు అయిందంటూ భ్రమలు కల్పించారు. మరింత పెట్టుబడి పెట్టాలంటూ వారు బలవంతం చేశారు. బాధితుడు సంకోచించడంతో అకౌంట్‌లో ఉన్న నగదును సీజ్ చేస్తామంటూ బెదిరింపులకు దిగారు. దీంతో తాను మోసపోయానని గ్రహించిన బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# తెలంగాణలో మండుతున్న ఎండలు

## ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

హైదరాబాద్,ఏప్రిల్ 9 : తెలంగాణలో ఎండలు మండుతున్నాయి. ఉదయం 10 గంటల నుంచే భానుడి భగభగలు పెరుగుతున్నాయి. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు మరో 3 డిగ్రీలు పెరుగుతాయని వాతావరణశాఖ హెచ్చరించింది. గురువారం ఉమ్మడి ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, మిగతా అన్ని జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఎండలు, వడగాలులతో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. రాష్ట్రవ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. దీంతో జనం బయటకు రావాలనే జంకుతున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఒక ప్రకటన విడుదల చేసింది. రెండు ఆవర్తన ద్రోణుల ప్రభావంతో వచ్చే వారంపాటు పొడి వాతావరణం నెలకొంటుందని పేర్కొన్నది. బుధవారం రాష్ట్రంలోని 20 జిల్లాల్లో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని తెలిపింది. దీంతో ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్జ్ జారీ చేసినట్టు తెలిపింది. వచ్చే మూడ్రోజులు ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు పెరుగుతాయని వెల్లడించింది. గతేడాదితో పోలిస్తే అన్ని జిల్లాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వివరించింది. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెంలో అత్యధికంగా 41.6 డిగ్రీలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెంలో 41.5, నల్లగొండ జిల్లా నేరడుగొమ్మలో 41.5, సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వులో 41.4, జనగామ జిల్లా పాలకుర్తిలో 41.2, వరంగల్ జిల్లా సంగెంలో 41.2, హైదరాబాద్‌లో 38 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైందని వెల్లడించింది. ప్రజలు బయటకు వెళ్లే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

# ఎసిబికి చిక్కిన ఫారెస్ట్ అధికారులు

ఆదిలాబాద్,ఏప్రిల్ 9 : జిల్లాలో బోథ్ ఫారెస్టు రేంజ్ అధికారి , జూనియర్ అసిస్టెంట్ లంచం తీసుకుంటూ ఏసీబీవలకు చిక్కారు. హరిత హారంలో జాతీయ గ్రామీణ హామీ ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన చెక్ డ్యాంలో నీటిని నింపిన బాధితుడికి సుమారు రూ.5లక్షల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ బిల్లుల కోసం అధికారుల చుట్టూ తిరిగిన బాధితుడు చివరకు బోథ్ ఫారెస్టు రేంజ్ అధికారి టి. ప్రణయ్ రూ. 15 వేల డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు జూనియర్ అసిస్టెంట్ పరుశురాంకు రూ.15 వేలు ఇస్తుండగా ఏసీబీ పట్టుకుంది. విచారించగా ఎఫ్ఆర్‌వో ఆదేశాల మేరకు డబ్బు తీసుకున్నట్లు అంగీకరించడంతో ఇద్దరిని కస్టడీలోకి తీసుకుని విచారించి కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు.

# ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం

## బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు కట్టే కోల లక్ష్మణ్



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఏప్రిల్ 9,( చట్టం బ్యూరో) ;** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను ఇచ్చిన విధంగా హామీలను నెరవేర్చడంలో తీవ్రంగా విఫలమైందని బి ఆర్ ఎస్ పార్టీ చొప్పదండి నియోజకవర్గం నాయకులు న్యాయవాది కట్టే కోల లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేది బి ఆర్ ఎస్ ప్రభుత్వం అని అభివృద్ధి అనేది కేసీఆర్ తోనే సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బి ఆర్ ఎస్ నేతలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన అదనపు కలెక్టర్.





**పెగడపల్లి, ఏప్రిల్ 09 ( చట్టం న్యూస్ ):** జగిత్యాల జిల్లా, పెగడపల్లి మండల పరిధిలోని వెంగళాయిపేట గ్రామానికి అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్, విచ్చేసి, గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్,మాట్లాడుతూ మిగిలిన ఇండ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని సూచించారు. పనులు పూర్తయిన వెంటనే ఫైనల్ బిల్లు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.లబ్ధిదారులు సమయానికి పనులు పూర్తి చేసి ప్రయోజనం పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గ్రామ సర్పంచ్ మోకెనపెల్లి గోపాల్,ఎంపీడీఓ శశికుమార్ రెడ్డి, గ్రామ కార్యదర్శి కిరణ్ బాబు, ఇంటి యజమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాకతీయ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం

**వరంగల్ ,ఏప్రిల్ 9:** వరంగల్‌లోని కాకతీయ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం రేపింది. సోషల్ మీడియాలో సీనియర్లపై కామెంట్స్ చేసిన థర్డ్ ఇయర్ విద్యార్థులకు యాంటీ ర్యాగింగ్ కమిటీ చర్యలకు సిఫారసు చేసింది. వాటిని కళాశాల అమలు చేసింది. ప్రాథమికంగా అందిన సమాచారం ప్రకారం వాట్సాప్ గ్రూప్‌లో సీనియర్లపై కామెంట్ చేశారని ద్వితీయ సంవత్సరం విద్యార్థులను ర్యాగింగ్ పేరుతో థర్డ్ ఇయర్ విద్యార్థులు మోకాళ్లపై కూర్చోబెట్టారు.బాధిత విద్యార్థులు ఈ విషయాన్ని కళాశాల యాంటీ ర్యాగింగ్ కమిటీకి పిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా కమిటీ విచారణ చేపట్టి కారకులను మూడు నెలల అకడమిక్ సస్పెన్షన్, శాశ్వత హాస్టల్ వసతిని రద్దు చేస్తూ చర్యలకు సిఫారసు చేసింది. కమిటీ సిఫారసులను కళాశాల అమలు చేసింది. అయితే, దీనికి సంబంధించిన పూర్తి వివరాలను అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది.

95814 19999 చట్టం సాహితీ లోకం



చిత్రకవిత

## నీవు వచ్చేరాకడ తెలిసింది!

నీవు వచ్చేరాకడ తెలిసింది
కానీ కనుచూపుమేరలో ఎవరూ లేరు,,,,,
గుభాలిస్తున్న పూల సుగంధాలు
కురుస్తున్న మంచులో తాజాగా మందారాలు
ఎర్రని పులి చారికల నిప్పు కణికల్లా,,,,,!
నీవు నీ కంచు కంఠం శృతి చేసుకుంటూ
నీవు పెదవులు తెరిచి పాడే పాట
సోయాగాల అమృతవళ్లుల గీతిక!
మనస్సు దేహం పులకరించిన పున్నాగ
నీ రాకడతో సునామీల సంగమం!
మనస్సు తెల్ల కాగితంపై రేఖా చిత్రాలు
అంశం : నెలవంక నీ ముఖం నన్ను ముగ్దను చేస్తూ,,,,,,,,
సెలయేటిలో చేపలు పట్టే జాలరులు
మబ్బులు పట్టిన మధ్యాహ్నం లేత ఎండలో
కుళాయిల చెంత పోట్లాడు కుంటున్న ఆడంగులు
తలపాగ చుట్టుకుని రైతులు పొలాలకు వెళ్తూ,,,,,,
గుడి గంటలు బడిగంటలు మ్రోగాయి
నీవు నిర్మించుకున్న గాలి మేడలు రూపుదిద్దుకున్నాయ్!
ఈ శీతాకాలం పెనునిద్రను వీడి పిల్లలు
చదువులమ్మ గూటికి చేరుకున్నారు
పేదింటి పిల్లల ఇల్లు సర్కారు బడి
నీవు బడి పంతులుగా పిల్లలతో చెలిమి కలిమి
సరస్వతిమాత కూర్చున్న విరబూసిన తెల్లని కమలం!
నీవు ఇంకా రావేల ప్రియతమా,,,,!!

అపరాజిత్
సూర్యాపేట



## చట్టం సాహితీ లోకం
95814 19999

### సుఖ దుఃఖాల ముఖ పుస్తకం...

ముఖ పుస్తకం...
ముళ్ల బాటలో పూల పరిమళం...
పూల తోటలో దాగిన ముళ్ల కాటు...

ముఖ పుస్తకం...
విజ్ఞాన గని వెలుగులో
విషాదాల ప్రతిధ్వని...
వినిపించే లోకం...
ముఖ పుస్తకం...
సుఖదుఃఖాల సముద్రం...
అలలపై నవ్వులు...
లోతుల్లో నిశ్శబ్దపు కేకలు...

ముఖ పుస్తకం...
వినోదాల విహారయాత్రలా మొదలై
బూతు మాటల శవయాత్రగా
ముగిసే ముళ్ళ దారి...

ముఖ పుస్తకంలో...
లైకుల పూలహారాలు మెరుస్తాయి
కామెంట్ల కత్తులు
గుండెను గుచ్చుతాయి...

ముఖ పుస్తకంలో...
అభిమానుల హర్షధ్వానాలు...
ఆగంతకుల గూఢనజరాలు...
గద్దల్లా నీ ప్రతి అడుగును
గమనించే...అదృశ్య నేత్రాలు...

ముఖ పుస్తకం...
మంచి చెడుల సంగమం...
అనంత సమాచారానికి
సింహద్వారం...మాయాగర్భం...
కొందరికి జ్ఞానదీపం...
కొందరికి శాపం...
ఇంకొందరికి నరక కూపం...

ముఖ పుస్తకంలో
మిత్రులతో మాటలు
మాయని మమతలే...
అపరిచితులతో...అపార్థాలతో
ఘాటైన మాటలతో భీకర యుద్ధాలే...
ఒక చిన్న అపార్థం...
మనశ్శాంతిని మట్టిలో కలిపేస్తుంది...

ముఖ పుస్తకంలో...
విడిచి పెట్టలేని సరదా ఉంది
తుడిచిపెట్టలేని బురదా ఉంది...

ముఖ పుస్తకంలో...
24/7 మునిగి తేలడం...మూర్ఖత్వమే...
మితిమీరని వినియోగం విజ్ఞతే స్థితప్రజ్ఞతే.

ముఖ పుస్తకం...
ముద్దులతో ముంచేత్తే మాయలేడి...
అతిగా ఆశిస్తే...
అంతరంగాన్ని దహించే అగ్నికుండం...

అందుకే...
అప్రమత్తతే నీకు శ్రీరామరక్ష...
అజాగ్రత్తే నీకు కఠిన కారాగార శిక్ష...

రచన: కవి రత్న
సాహిత్య ధీర
సహస్ర కవి భూషణ్
పోలయ్య కూకట్లపల్లి
అత్తాపూర్ హైదరాబాద్



## చట్టం సాహితీ లోకం
95814 19999

### ఆశాజ్యోతి అంబేద్కర్!




పల్లవి:
అనాధుల పాలిట ఆశాజ్యోతి!అణగారిన జీవితాల దివ్యజ్యోతి!
ఎవరూ?ఎవరూ?ఎవరూ?ఎవరూ?
ఇంకెవరూ?దళిత జనుల బాంధవుడు!ఇంకెవరూ?బి.ఆర్.అంబేద్కర్ గారు!ఇంకెవరూ?బి.ఆర్ అంబేద్కర్ గారు!
చ:1
ఆదిఆంధ్ర ద్రావిడలలో పుట్టినవాడు! అద్వితీయ వెలుగులను పంచినవాడు! అందరికీ ఆశ్చర్యం నింపినవాడు! అణగారిన ప్రజల కొరకు బ్రతికినవాడు!ఇంకెవరూ?
బి.ఆర్.అంబేద్కర్ గారు!ఇంకెవరూ?దళిత జనుల బాంధవుడు!
చ:2
పదునెనిమిది వందల తొంబై ఒకటిలో! మహారాష్ట్ర మందున,మేఅంబేవాడలో!రాంజీ మాలోజి సత్పాల్,
భీమాభాయ్ కి జనియించిన బాల భాణుడెవరూ?ఎవరూ?ఇంకెవరూ?
బి.ఆర్.అంబేద్కర్ గారు!ఇంకెవరూ?దళిత జనుల బాంధవుడు!
చ:3
దేశ,విదేశాలయందు చదివినవాడు! ఈ దేశ గౌరవాలనే పెంచినవాడు! చదువూ,సంధ్యల తోటే డాక్టరయినవాడు!ఆచదువుతో ఈ దేశభవిత మార్చిన వాడు!
ఇంకెవరూ?
బి.ఆర్.అంబేద్కర్ గారు!ఇంకెవరూ?దళిత జనుల బాంధవుడు!
చ:4
అస్పృశ్యుల కోసమే! ఎన్నో శమలకోర్చి! బహిష్కృత్ హితకారిణి సభలే!స్థాపించి! పత్రికలెన్నెన్నో దళితుల కంకితమిచ్చి! మీ కండగ ఉంటానన్న దేవుడుఎవరు?
ఇంకెవరూ?
బి.ఆర్.అంబేద్కర్ గారు!
ఇంకెవరూ?
బి.ఆర్.అంబేద్కర్ గారు!

"అనా"

## చట్టం సాహితీ లోకం
95814 19999






### శివకవియుగ మహాకవి- పాల్కురికి సోమన

1.
శివకవి యుగమునందు ముఖ్యుడు
బసవ పురాణ,పండితారా
ధ్య చరిత, వృషా ధిపశతకంబు
వ్రాసి కీర్తిని పొందినాడిల

2.
శతక,పురాణ, అష్టకాలును
భాష్య, స్తవములు, రగడ, గద్యలు
ఉదాహరణలు, పంచకాలును
వ్రాసె పాల్కురికి సోమనకవె


3.
దేశి కవితకు పీట వేసెను
వీర శైవపు కవిగ మారెను
అలతి పదములనంత భావం
తిక్క నార్యుకు దారి చూపెను

4.
ప్రజా కవిగా విప్లవించిన
జాను తెనుగును స్వీకరించిన
పలుకుబళ్లను భవితకిచ్చిన
మహాకవియే సోమనార్యుడు

5.
శివుని పైనే రచనలన్నియు
శివమయంబే చేతలన్నియు
శివుని నామమె ధ్యానమైనది
శివుని తత్వమె యోగమైనది
శివ కవుల పేరున యుగమిదే

6.
శివుని పైనే పద్య కృతులను
స్తుతులనేకం చేసినాడిల
తెలుగు గంధం తెలుగు బంధం
సోమనాథుని సాహితీ ఝరి

రచన:
మహేంద్రాడ
సింహాచలాచార్య
స్కూల్ అసిస్టెంట్ (తెలుగు)
(టెక్కలి) శ్రీకాకుళం జిల్లా
చరవాణి: 9703483648



## చట్టం సాహితీ లోకం
95814 19999

### గాలి మనుషులు



గాలి మనుషులు
గాలి చేష్టలు
అలాంటి వాళ్ళని మార్చగలమా?
కొందరు మనుషులు
ఎటు గాలి వీస్తే చాలు
అటు మాట్లాడతారు
కానీ... గాలి ఎటు వీస్తే
అటు కొట్టుకు పోవడమనేది
చిత్తు కాగితాల చెత్త స్వభావం
ఇప్పుడున్న 90% ఓటర్లు
ఓటుతో గెలుపొందిన
రాజకీయ నాయకులు అంతే!
ఎటు గాలివీస్తే చాలు
అటు వెళ్లి పోయే తత్వం వాళ్ళది
తమ స్వలాభం కోసం
ఎన్ని రకాల పార్టీలైనా మారుస్తారు
కొన్ని బ్రతుకులు అంతే!
అటువంటి వాళ్ళ గుణం
చచ్చినా మారదు కదా!
ముసలికి నాలుక ఉండదు
తాబేలుకు వెంట్రుకలుండవు
చేపలకు జీర్ణశక్తి ఉండదు
పాముకు చెవులు ఉండవు
కానీ... అన్నీ సక్రమంగా ఉన్న
జ్ఞానవంతులైన మనుషులకు మాత్రం
అసలు మానవత్వమే ఉండదు.

రచన : కె.మురళీమోహన్ రాజు
నెల్లూరు.
చరవాణి : 9866179385

## చట్టం సాహితీ లోకం
95814 19999

### ప్రేమ



ప్రేమ రెండక్షరాల పదం
రెండు హృదయాలను ఒకటి చేసే తారక మంత్రం
కుల మత వర్గ వర్ణ భాష ప్రాంత దేశ విదేశాలను లెక్కచేయని భయపడని వ్యక్తిత్వం
అమాయకులను ధైర్యవంతులను చేస్తుంది
బలహీనులను బలవంతులను చేస్తుంది
తల్లిదండ్రులను తోబుట్టువులను స్నేహితులను అందరిని మరిపిస్తుంది
మనకు ఎప్పుడు మురిపిస్తుంది
ప్రేమ వర్షం కురిపిస్తుంది
మేధావులను ఉద్యోగస్తులను అక్షరాస్యులను ఉన్నత విద్యావంతులు కావడానికి తోడ్పడుతుంది
పేద పెద్ద చూడదు
రాజరికం వదిలి గుడిసె లో ఉండడానికైన సిద్ధం
ప్రేమలో ఎప్పుడు యుద్ధం
తరతరాలుగా ఎన్ని కవితలు పాటలు పద్యాలు నవలలు కథలు సినిమాలు వచ్చిన నిత్యనూతనం
ప్రేమ పిచ్చిది
ప్రేమ గుడ్డిది
ప్రేమ రెండు వైపుల పదునైన కత్తి
ప్రేమ ఆశించదు మిత్తి
ప్రేమ..ప్రేమ... ప్రేమ..... అంటూ
జీవితాలను ఎందరో చేశారు త్యాగం
ప్రేమతోనే సమాజం
ప్రేమోన్మాదులుగా మారి
నరికి చంపడం యాసిడ్ పోయడం
అణువణువునా స్వార్థం నింపుకొని
తనకు దక్కనిది ఎవరికీ దక్కవద్దని నేరస్తులు గా మారడం
ప్రేమ అనిపించదు
ప్రేమించిన వారు ఎక్కడున్న సంతోషం గా ఉండాలని
ప్రేమ జ్ఞాపకాలతో
జీవితాంతం గడిపే
ప్రేమికులు అనేకం
ప్రేమ అనే భావన విచిత్రం
ప్రేమించిన తర్వాత
మరవడం మరణించడం కాదు
మురవడం మురిపించడం మైమరచి పోవడం
ప్రేమ కున్న గొప్ప శక్తి
ప్రేమ గురించి తెలుసుకోవడం పెద్ద యుక్తి
ప్రేమించిన వాడే అసలు సిసలైన వ్యక్తి
ప్రేమ లో కలుగొద్దు విరక్తి
ప్రేమే పెద్ద భక్తి
ప్రేమ గొప్ప సూక్తి
ప్రేమ ఎందరికో స్ఫూర్తి

డాక్టర్.ఎస్. విజయ భాస్కర్.,
సైదాబాద్,
హైదరాబాద్

## చట్టం సాహితీ లోకం
95814 19999

### నా ఊరు మమతల మాలిగ:



నా ఊరు మమతల మాలిక
సర్వజనుల హృదయ ఏలిక
కల్లాకపటము తెలియని మనసులు
ఊరంతా ఒకటేనే భావన తో మనుసులు
కులాలకు అతీతమైవరుసలు కలిపే మమతలు

మతాలు బేధాలు లేని పండుగలు పంపకాలు
ఏ ఇంట కష్టమొచ్చినా అందరు ఆదుకునే నైజం
పాడిపంటలలో పరస్పరసహకారం
పెళ్లి పేరంటాల్లలో అమ్మలక్కల జోరు
యువతీ యువకులకు మది ఎంతో హుషారు

కుంటాట, తొక్కుడు బిల్లా, ,కబడ్డీ,
కర్రాబిల్లా,మల్లయుద్ధం,ఈత కొట్టుడు
ఎడ్ల పందాలు, కోడిపందాలు.ఇలా ఎన్నోఆటలు.
ఊరి ముందరే మాచదువులమ్మ ఒడి
విలువలు నేర్పి విజ్ఞానం అందించిన బ్రహ్మలు

మాపల్లి బతుకులు మార్చిన గురువులు.
ఊరిమధ్యన అమ్మవారి కోవెలగంటలుగణ గణలు
మా ఊరి చెరువు కట్టపై వెలసిన శివా లయం
వినాయక స్వామి, అభయాంజనేయ స్వామి
పండుగలు రోజులలో కోలాటలూ భజనలు
చెప్పన ల వికాని యువతకు కేరింతలు
వేసవి ఒచ్చిందా మహాభారత, రామాయణ గాదలు
బావులలో, ఈతకు పెద్ద లకు మోదములు
ధనుర్మా సము భజనహరిదాసుకీర్తనలు భజనలు
గంగిరెద్దుల ఆటలు విన్యాసాలు చూసి తరించాలి

సంక్రాంతి సోయగాలు తో పల్లెకు వస్తుంది నవ క్రాంతి.
బ్రతుకుతెరువుకోసమెల్లిన జనులందరు విధిగా కలుసుకొను క్షణం.
చూసిన వారికి అది ఊ రు కాదు మమతల మాలిక.

డాక్టర్ క వికోకిల కొఠారి వెంకటరత్నం.
కవి, రచయిత, విశ్రాంత ఉపాధ్యాయులు
వి. కోట, చిత్తూరు జిల్లా. 9000169823.



### ఆంధ్రుల విందు / వివాహ భోజనం

ఆంధ్రుల పెళ్లి విందు.. అది ఆత్మీయతల పొందు.
అరిటాకు పరవగానే, ఆకలి మొదలవుతుంది.
కుడివైపున ఉప్పు పప్పు, ఎడమవైపున ఊరగాయ..
అచ్చమైన తెలుగింటి భోజనం, ఎంతో హుందాయైన భోజనం.

?వేడి వేడి అన్నంలోకి, ముద్దపప్పు నెయ్యి తోడు.
అవకాయ రుచి చూస్తే, మనసు మళ్ళీ కోరుతుంది చూడు.
కూరల్లో రకాలు పది, కమ్మనైన వేపుళ్లు మది.
అన్నపూర్ణమ్మ చేతి వంట, మనకు అమృతపు నిధి!

?వంకాయ కూర లేనిదే, వడ్డన పూర్తి కానే కాదు.
గోంగూర పచ్చడి రుచికి, ఏదీ సాటి రాదు.
సాంబారు ఘుమఘుమలు, వీధి చివర దాకా వచ్చేను.

## చట్టం సాహితీ లోకం
95814 19999

రసంతో అన్నం కలిస్తే, సంతృప్తి చెంత చేరేను!

?చక్కెర పొంగలి తీపి, గారెలు-బూరెల రూపు రేఖలు..
పెరుగు పచ్చడి చలువతో, తీరుతుంది కడుపు ఆకలి.
గడ్డ పెరుగుతో భోజనం, ముగింపు పలుకుతుంది మెల్లగా.
కిళ్లీ కొట్టి నములుతుంటే, పెళ్లి సంబరం మొదలవుతుంది మళ్ళీ కొత్తగా!

?అతిథి మర్యాదలు, రుచికరమైన విందులే మన సంప్రదాయం.
కడుపు నిండా భోజనం.. మనసు నిండా దీవెనలు.
విందు, వివాహ భోజనాలు పెంచవా జిహ్వా చాపల్యాలు.
తెలుగు పెళ్లి భోజనానికి, ఇవే సాటిలేని మెరుగులు!

తెలికిచెర్ల రాజ కృష్ణ కామేశ్వర రావు
రిటైర్డ్ సాఫ్ట్వేర్ ఇంజనీర్,
భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ, ఇస్రో, షార్, శ్రీహరికోట
సూళ్లూరుపేట / తిరుపతి జిల్లా



## చట్టం సాహితీ లోకం
95814 19999

### అలలను పోలిన కలలు

**(వెన్నెల జల్లులు)**



మరచితిని నేను కనిన మధురమైన కలలు,

మున్నీటిలో ఎత్తుకు చెలరేగిన అద్భుతమైన అలలు,

వయసు తెచ్చిన వార్ధక్యము ఇచ్చెనుగా మరపు,

వాసి గలిగిన స్వప్నాలు రాలేదుగా తలపు,

నిదుర లేవగనే మరపుకు వచ్చెడి సంవేశాలు!!

డాక్టర్ కురవి వేంకట కృష్ణ శాస్త్రి, చెన్నై

# నేషనల్ సినీ అకాడమీ అవార్డ్స్

## ఉత్తమ నటులుగా నాగచైతన్య, రష్మిక



భారతీయ సినీ పరిశ్రమలో ప్రతిష్టాత్మకంగా భావించే ఇండియన్ నేషనల్ సినీ అకాడమీ అవార్డ్స్ 2026 విజేతలను ప్రకటించారు. ప్రతి ఏడాది దేశంలోని పలు భాషల చిత్ర పరిశ్రమలను ఒక వేదికపైకి తీసుకువచ్చే ఈ అవార్డులు, ఈసారి కూడా విశేష ప్రాధాన్యం సంతరించుకున్నాయి. తెలుగు విభాగంలో యువసామ్రాట్ నాగచైతన్య 'తండేల్' సినిమాలో తన నటనకు గాను ఉత్తమ నటుడిగా ఎంపికయ్యారు. అలాగే రష్మిక మందన్న 'ది గర్ల్‌ఫ్రెండ్' సినిమాతో ఉత్తమ నటిగా అవార్డు అందుకోనుంది. ఇప్పటికే ఈ ఇద్దరూ తెలంగాణ గద్దర్ అవార్డ్స్‌లో ఉత్తమ నటీనటులుగా గుర్తింపు పొందగా, ఇప్పుడు ఎఔఅంలో కూడా అదే కేటగిరీలో విజేతలుగా నిలవడం విశేషం. ఇక తెలుగు విభాగంలో ఉత్తమ దర్శకుడిగా అనిల్ రావిపూడి 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రానికి గాను ఎంపికయ్యారు. అదే సినిమాలో నటించిన మాస్టర్ రేవంత్ (బుల్లిరాజు)కు ఉత్తమ హాస్యనటుడిగా అవార్డు లభించింది. హీరో తేజ సజ్జా నటించిన మిరాయ్ ఉత్తమ చిత్రంగా నిలిచింది. ఈ సినిమాకే బెస్ట్ విజువల్ ఎఫెక్ట్స్ విభాగంలోనూ అవార్డు రావడం విశేషం. ఉత్తమ తొలి చిత్ర దర్శకుడిగా రామ్ జగదీష్ ('కోర్ట్') ఎంపికయ్యారు. ఇతర భాషల్లో కూడా పలువురు ప్రముఖులు అవార్డులు సొంతం చేసుకున్నారు.



తమిళంలో దుల్కర్ సల్మాన్ ఉత్తమ నటుడిగా, సిమ్రాన్ ఉత్తమ నటిగా ఎంపికయ్యారు. కన్నడలో రిషబ్ శెట్టి 'కాంతార: చాప్టర్ 1' చిత్రంతో ఉత్తమ నటుడు, దర్శకుడు అవార్డులు అందుకోగా, అదే సినిమా ఉత్తమ చిత్రంగా కూడా నిలిచింది. మలయాళంలో నివిన్ పౌలీ ఉత్తమ నటుడిగా నిలిచారు. హిందీలో రణవీర్ సింగ్ ఉత్తమ నటుడిగా, యామీ గౌతమ్ ఉత్తమ నటిగా ఎంపికయ్యారు.


ఈ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఏప్రిల్ 16న ముంబైలో జరగనుంది. ఈ వేడుకకు టాలీవుడ్ హీరో రానా దగ్గుబాటి మరియు బాలీవుడ్ ఫిల్మ్ మేకర్ కరణ్ జోహార్ హోస్టులుగా వ్యవహరించనున్నారు.సీనియర్ నటి రేఖ, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్‌తో పాటు పలువురు సినీ ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.




# రాకాలో అల్లు ద్విపాత్రాభినయనం

## రమ్యకృష్ణ కూడా కీ రోల్






అల్లు అర్జున్ నటిస్తున్న 'రాకా' చిత్రం ప్రస్తుతం సినీ రంగంలో సంచలనంగా మారింది. దర్శకుడు అట్లీ రూపొందిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ విడుదల కావడంతోనే భారీ చర్చ మొదలైంది. విడుదలైన ఫస్ట్ లుక్‌లో అల్లు అర్జున్ పూర్తిగా కొత్తగా కనిపించారు. ముందు గుండు, వెనుక కొద్దిగా జుట్టుతో, ముఖాన్ని చేతులతో కప్పుకున్న తీరు భయానకంగా, రహస్యంగా ఉంది. సగం మనిషి, సగం తోడేలు స్వరూపంలో కనిపించనున్నట్టు ఈ చిత్రం సూచిస్తోంది. ఈ చిత్రంలో దీపిక పదుకొణెళి ప్రధాన కథానాయికగా నటిస్తోంది. ఆమె పాత్ర యోధురాలిగా ఉంటుందని సమాచారం. మరోవైపు రమ్యకృష్ణన్ కూడా కీలక పాత్రలో కనిపించనుందనే వార్తలు వినిపిస్తున్నాయి. అల్లు అర్జున్ ఫస్ట్ లుక్‌పై స్పందించిన రమ్యకృష్ణ.. 'పరిధులను దాటి వెళ్లే అనుభవానికి సిద్ధంగా ఉండండి' అని చెప్పడం ఆమె పాత్రపై మరింత ఆసక్తిని పెంచింది. ఈ చిత్రంలో అల్లు అర్జున్ రెండు పాత్రల్లో కనిపించనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఒకటి నాయక పాత్ర కాగా, మరొకటి ప్రతినాయక స్వభావం కలిగిన పాత్రగా ఉంటుందని సమాచారం. ప్రస్తుతం విడుదలైన రూపం ప్రతినాయక పాత్రదేనని చెబుతున్నారు. ఈ చిత్రంలో ఒకరి కంటే ఎక్కువ కథానాయికలు ఉండొచ్చని ప్రచారం జరుగుతోంది. సమంత రూత్ ప్రభు, రష్మిక మంధాన పేర్లు వినిపిస్తున్నప్పటికీ దీనిపై ఇంకా అధికారిక ప్రకటన లేదు. ఇక 'రాకా' అనే పదానికి రాక్షసుడు, పౌర్ణమి చంద్రుడు వంటి అర్థాలున్నాయి. ఈ చిత్రంలో నాయకుడి లోపల ఉన్న చీకటి, విధ్వంసక శక్తిని చూపించేలా ఈ పేరును ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఈ చిత్రాన్ని అత్యంత భారీ వ్యయంతో నిర్మిస్తున్నారు. విజ్ఞానకథాంశం, అసాధారణ శక్తుల నేపథ్యంతో ఈ చిత్రం రూపొందుతున్నట్లు సమాచారం. వచ్చే ఏడాది వేసవిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని యోచిస్తున్నారు.




# హారర్ కామెడీతో కొరియన్ కనకరాజు

వరుణ్ తేజ్ కథానాయకుడిగా రానున్న చిత్రం 'కొరియన్ కనకరాజు'. రితికా నాయక్ కథానాయిక. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహిస్తున్నారు. హారర్ కామెడీ కథకి ఇండియా - కొరియా నేపథ్యాన్ని జోడించి రూపొందిస్తున్న చిత్రమిది. తమన్ సంగీతం అందిస్తున్నారు. తాజాగా ఫస్ట్ సింగిల్ అప్‌డేట్ ఇస్తూ టీమ్ ఫన్నీ వీడియోను విడుదల చేశారు. ఏప్రిల్ 11న ఈ పాటను విడుదల చేయనున్నట్లు తెలిపారు. సాంగ్స్ 'ఓజీ' స్థాయిలో ఉండాలని తమన్‌తో వరుణ్‌తేజ్ సరదాగా చెప్పారు.

# డెకాయిట్ బ్లాక్ బస్టర్ అందుకోవాలి


## సుప్రియను అభినందిస్తూ సమంత పోస్ట్





కొన్ని రోజుల నుంచి సోషల్ మీడియాలో 'డెకాయిట్' సందడి కనిపిస్తోంది. అడివి శేష్ హీరోగా షానియల్ డియో తెరకెక్కించిన ఈ చిత్రం ఏప్రిల్ 10న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో టీమ్‌కు అందరూ ఆల్ ది బెస్ట్ చెబుతున్నారు. తాజాగా నటి సమంత టీమ్‌పై ప్రశంసలు కురిపించారు. ఈ చిత్ర నిర్మాత సుప్రియను ఉద్దేశించి ఇన్‌స్టాలో స్టోరీ పెట్టారు. 'సుప్రియ.. 'డెకాయిట్' కోసం నువ్వు పడిన కష్టం, నీ పట్టుదల, సినిమాపై నీకున్న అంకితభావం అన్నీ నేను స్వయంగా చూశాను. బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకోవడానికి నీకంటే ఎవరూ అర్హులు కారు. దేవుడి ఆశీస్సులు నీకు ఎప్పుడూ ఉండాలి' అని సమంత అన్నారు. 'డెకాయిట్' విజయం సాధించాలని కోరుకుంటూ టీమ్‌కు ముందుగానే శుభాకాంక్షలు తెలిపారు. రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కింది. శేష్ సరసన మృణాల్ నటించగా.. బాలీవుడ్ నటుడు, దర్శకుడు అనురాగ్ కశ్యప్ విలన్‌గా కనిపించనున్నారు. విడుదల తేదీ ప్రకటించిన నాటినుంచి చిత్రబృందం జోరుగా ప్రచారం చేసి సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేసింది. టీజర్, ట్రైలర్ ఆకట్టుకునేలా ఉండడంతో దీనిపై అంచనాలు నెలకొన్నాయి.

# పెద్దిలో పాట కోసం నాయికాన్వేషణ



రామ్‌చరణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'పెద్ది' సినిమాలోని ప్రత్యేకగీతాన్ని త్వరలోనే తెరకెక్కించ నున్నారు. అందుకు సంబంధించిన సన్నాహాలు ఊపందుకున్నాయి. ఆ గీతంలో రామ్‌చరణ్‌తో కలిసి ఆడిపాడే కథానాయికని ఎంపిక చేయడంపై చిత్రబృందం దృష్టిపెట్టింది. ఇప్పటికే పలువురు కథానాయికల పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. తాజాగా... తెలుగమ్మాయి మానస వారణాసి కూడా ఈ రేసులోకి వచ్చింది. ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చిన 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమాతో ఆకట్టుకున్నారు మానస వారణాసి. చిత్రబృందం పరిశీలనలో ఆమె పేరు ఉన్నట్టు తెలుస్తోంది. రామ్‌చరణ్ కథానాయకుడిగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో 'పెద్ది' తెరకెక్కుతోంది. జాన్వీకపూర్ కథానాయిక. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సమర్పిస్తున్నాయి. తుదిదశ చిత్రీకరణలో ఉన్న ఈ సినిమా విడుదల తేదీపైన త్వరలోనే స్పష్టత రానుంది.

# చట్టం స్పోర్ట్స్



# చెన్నై జట్టును తక్కువ అంచనా వేయలేం

## సన్‌రైజర్స్ స్టార్ బ్యాటర్ హెన్రిచ్ క్లాసెన్

ఐపీఎల్ 2026 సీజన్ రసవత్తరంగా సాగుతోంది. ఇప్పటికే 13 మ్యాచ్‌లు ముగియగా, జట్ల మధ్య పోరు హోరాహోరీగా మారుతోంది. ఈ క్రమంలో ఏప్రిల్ 18న హైదరాబాద్‌లోని ఉప్పల్ మైదానంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ , చెన్నై సూపర్ కింగ్స్ జట్ల మధ్య బిగ్ ఫైట్ జరగనుంది. అయితే ఈ మ్యాచ్‌కు ముందు అందరి ఫోకస్ ఎంఎస్ ధోనీపైనే ఉంది. గాయం కారణంగా ధోనీ ఈ సీజన్‌లో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. ఈ నేపథ్యంలో సన్‌రైజర్స్ స్టార్ బ్యాటర్ హెన్రిచ్ క్లాసెన్ చెన్నై జట్టుపై చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ధోనీ లేకపోవడం సీఎస్‌కే బలాన్ని తగ్గిస్తుందని తాను భావించడం లేదని క్లాసెన్ స్పష్టం చేశారు. చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు ఐపీఎల్‌లో అద్భుతమైన రికార్డు ఉందని, వారు ఎప్పుడూ పటిష్ఠమైన జట్టుగానే బరిలోకి దిగుతారని హెన్రిచ్ క్లాసెన్ పేర్కొన్నారు. "ధోనీ మైదానంలో లేనంత మాత్రాన ఆ జట్టు బలహీనపడదు. వారి సెటప్‌లో ఉన్న ప్రతి ఆటగాడు ప్రతిభావంతుడే. విదేశీ ఆటగాళ్లతో పాటు స్వదేశీ కుర్రాళ్లు కూడా మ్యాచ్‌ను గెలిపించగలరు" అని క్లాసెన్ అభిప్రాయపడ్డారు. జియోస్టార్ ప్రెస్ రూమ్‌లో జరిగిన ఇంటర్వ్యూలో ఆయన సీఎస్‌కే జట్టుపై తనకున్న గౌరవాన్ని చాటుకున్నారు. ధోనీ లేకపోవడం వల్ల తమ పని సులభం అవుతుందని తాము అనుకోవడం లేదని ఆయన తెలిపారు.చెన్నై సూపర్ కింగ్స్ జట్టును మరో కీలక ఆటగాడి రాకతో మరింత బలం పెరిగినట్లయ్యింది. దక్షిణాఫ్రికా యువ సంచలనం డెవాల్డ్ బ్రెవిస్ గాయం నుంచి కోలుకుని జట్టుతో చేరబోతున్నాడని క్లాసెన్ వెల్లడించారు. ధోనీలాగే బ్రెవిస్ కూడా ప్రాక్టీస్ సెషన్‌లో గాయపడటం వల్ల మొదటి మూడు మ్యాచ్‌లకు దూరమయ్యాడు. బ్రెవిస్ మిడిల్ ఆర్డర్‌లో వస్తే చెన్నై బ్యాటింగ్ మరింత బలోపేతం అవుతుందని, అది తమ బౌలర్లకు సవాల్‌గా మారుతుందని క్లాసెన్ చెప్పుకొచ్చారు. క్లాసెన్ తన సొంత దేశపు ఆటగాడైన బ్రెవిస్ సామర్థ్యం గురించి మేనేజ్‌మెంట్‌ను హెచ్చరించారు.చెన్నై జట్టు టాప్ ఆర్డర్ గురించి మాట్లాడుతూ క్లాసెన్ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ప్రస్తుత కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్, కొత్తగా జట్టులో చేరిన సంజు శామ్సన్ ఇప్పటివరకు ఆశించిన స్థాయిలో పరుగులు చేయలేదు. అయితే ఇలాంటి క్లాస్ ప్లేయర్లు ఎప్పుడైనా ఫామ్ అందుకునే అవకాశం ఉందని, వారు ఫామ్ లోకి వస్తే ఆపడం చాలా కష్టమని అన్నారు. వారు తమపై జరిగే మ్యాచ్‌లో కూడా ఫెయిల్ కావాలని తాము కోరుకుంటున్నామని, తద్వారా చెన్నైని ఒత్తిడిలోకి నెట్టవచ్చని క్లాసెన్ నవ్వుతూ వ్యాఖ్యానించారు.

సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు ప్రస్తుతం ప్యాట్ కమిన్స్ అందుబాటులో లేకపోవడంతో ఇషాన్ కిషన్ కెప్టెన్?గా వ్యవహరిస్తున్నారు. ఇప్పటివరకు ఆడిన మూడు మ్యాచ్‌లలో సన్‌రైజర్స్ కేవలం ఒక్క విజయాన్ని మాత్రమే నమోదు చేసింది. ఇషాన్ కిషన్ నాయకత్వంలో జట్టు మళ్లీ విజయాల బాట పట్టాలని అభిమానులు కోరుకుంటున్నారు. క్లాసెన్ కూడా ఇదే విషయాన్ని నొక్కి చెప్పారు. చెన్నై వంటి పెద్ద జట్లతో ఆడేటప్పుడు గెలవడం ద్వారా జట్టులో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, అందుకే ఏప్రిల్ 18న జరిగే మ్యాచ్ తమకు అత్యంత కీలకమని అన్నారు. ఎంఎస్ ధోనీ మైదానంలో లేకపోయినా అతని ప్రభావం జట్టుపై కచ్చితంగా ఉంటుందని క్లాసెన్ విశ్లేషించారు. "ధోనీ డగౌట్‌లో కూర్చుని తన అనుభవాన్ని కుర్రాళ్లకు షేర్ చేస్తుంటారు. అతని వ్యూహాలు ఎప్పుడూ పనిచేస్తాయి. గత రెండు సీజన్లలో కేవలం ఆఖరి 10 బంతులు మాత్రమే ఆడుతూ వచ్చాడు. కాబట్టి అతను లేకపోవడం బ్యాటింగ్ పరంగా పెద్ద లోటు కాకపోవచ్చు, కానీ మెంటార్‌గా ఆయన ఇచ్చే సూచనలే డేంజరస్" అని క్లాసెన్ తెలిపారు. ధోనీ ఇచ్చే సలహాలతో చెన్నై ఆటగాళ్లు మరింత ప్రమాదకరంగా మారుతారని హెచ్చరించారు.

# హ్యాట్రిక్ కోసం ఢిల్లీ తీవ్రంగా శ్రమించింది

ఒక్క బంతి.. రెండు పరుగులు. విజయమో.. పరాజయమో అని తేలాల్సిన ఒకే ఒక్క బంతిలో ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ టైటాన్స్ తీవ్రంగా పోరాడాయి. సూపర్ ఓవర్‌కు వెళ్లాలని ఢిల్లీ క్యాపిటల్స్ ప్రయత్నించగా.. వికెట్ లేదా ఒక్క పరుగు కూడా రాకుండా చేయాలని గుజరాత్ టైటాన్స్ ప్రయత్నించాయి. చివరికి అనూహ్యం పరిణామంతో గుజరాత్‌కు విజయం వరించింది. ఒకే ఒక్క పరుగుతో గుజరాత్ ఐపీఎల్ 2026లో తొలి విజయాన్ని అందుకుంది. అత్యంత ఉత్కంఠగా జరిగిన ఈ మ్యాచ్ విశేషాలు ఇలా ఉన్నాయి.అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ టైటాన్స్ నిర్ణీత 20 ఓవర్లకు 4 వికెట్లు కోల్పోయి 210 పరుగులు చేసింది. కెప్టెన్ శుభమన్ గిల్ 45 బంతుల్లో 70 పరుగులు చేసి దుమ్మురేపాడు. వాటిలో 4 ఫోర్లు, 5 సిక్సర్లు ఉన్నాయి. వరుస ఓటములు చవిచూస్తున్న సమయంలో ఈ మ్యాచ్ ఎలాగైనా గెలవాలని శుభమన్ గిల్ తీవ్రంగా పోరాడాడు. దాని ఫలితంగానే అతడు భారీ స్కోర్ సాధించాడు. ఇక జోస్ బట్లర్ (52), వాషింగ్టన్ సుందర్ (55) అర్ధ శతకాలతో రాణించారు. ఓపెనర్ సుదర్శన్ 12 పరుగులకు పరిమితమవగా.. గ్లెన్ ఫిలిప్స్ (14), రాహుల్ తెవాటియా (1) నాటౌట్‌గా నిలిచారు. ఢిల్లీ బౌలింగ్ పరంగా చూస్తే ముకేశ్ కుమార్ 2 వికెట్లు తీయగా.. లుంగీ ఎంగిడి, కుల్దీప్ యాదవ్ ఒక్కో వికెట్ తీశారు.వరుస విజయాలతో జోష్‌లో ఉన్న ఢిల్లీ క్యాపిటల్స్ హ్యాట్రిక్ విజయం కోసం తీవ్రంగా శ్రమించింది. విజయం సాధ్యం కానీ పక్షంలో సూపర్ ఓవర్ వెళ్లాలని చేసిన ప్రయత్నాలు ఫలించలేకపోయాయి. 8 వికెట్ల నష్టానికి 209 పరుగులు చేసి ఒక్క పరుగు తేడాతో ఓటమిపాలైంది. కేఎల్ రాహుల్ ఫోర్లు, సిక్సర్లతో చెలరేగి 92 పరుగులు చేసినా అతడి శ్రమ వృథాగా మారింది. 52 పరుగుల్లో శతకానికి చేరువైన రాహుల్ బంతులన్నీ బౌండరీలకు మళ్లించాడు. ఫలితంగా 11 ఫోర్లు బాదగా.. 4 సిక్సర్లు బాదాడు. పథూమ్ నిస్సాంక 24 బంతుల్లో 41 పరుగులు చేసి రాణించగా.. నితీశ్ రాణా (5), అక్షర్ పటేల్ (2), త్రిస్టన్ స్టబ్స్ (7), విప్రజ్ నిగమ్ (12), కుల్దీప్ యాదవ్ (1) అతి తక్కువ పరుగులకే ఔటవగా.. సమీర్ రిజ్వీ గోల్డెన్ డకౌట్ అయ్యాడు. జట్టు క్లిష్ట సమయంలో విజయం కోసం డేవిడ్ మిల్లర్ తీవ్రంగా శ్రమించాడు. ఆఖరి వరకు గ్రౌండ్‌లో ఉండి జట్టు గెలిపించేందుకు.. మ్యాచ్‌ను డ్రా చేసేందుకు పోరాడాడు. 20 బంతుల్లో 41 పరుగులు చేసి విజయానికి ఒక్క పరుగు దూరాన జట్టును నిలిపాడు.బ్యాటర్లు నిలిపిన స్కోర్‌ను గుజరాత్ టైటాన్స్ బౌలర్లు చాలా కష్టపడ్డారు. చెమటోడ్చి జట్టును చివరి బంతి వరకు తీసుకెళ్లి విజయం అందించారు. రషీద్ ఖాన్ మరోసారి అద్భుతంగా బంతులు వేసి అతి తక్కువ పరుగులు ఇవ్వడమే కాకుండా 3 కీలకమైన వికెట్లు పడగొట్టాడు. 3 ఓవర్లు వేసి 17 పరుగులు ఇచ్చిన రషీద్ ఖాన్ ప్లేయర్ ఆఫ్



ది మ్యాచ్‌గా నిలిచాడు. ప్రసిధ్ కృష్ణ రెండు వికెట్లు తీయగా.. తెలంగాణ క్రికెటర్ మహ్మద్ సిరాజ్ ఒక వికెట్ తీశాడు. ఈ మ్యాచ్ విజయంతో హ్యాట్రిక్ ఓటముల నుంచి గుజరాత్ టైటాన్స్ తప్పించుకుని ఈ సీజన్‌లో తొలి విజయాన్ని అందుకుంది. హ్యాట్రిక్ విజయాలు సాధించాలని కసితో ఆడిన ఢిల్లీ క్యాపిటల్స్‌కు నిరాశతో ఈ సీజన్‌లో తొలి ఓటమిని చవిచూసింది.

......

# ఐపీఎల్‌లో సరికొత్త రూల్!

సాధారణంగా ఐపీల్ మ్యాచ్‌ల సమయంలో డగౌట్‌లో ఉండే ఆటగాళ్లు పదే పే మైదానంలోకి రావడం చూస్తూనే ఉంటాం. డ్రింక్స్ అందించడానికో, బ్యాట్లు మార్చడానికో, లేదా కోచ్ చెప్పే సమాచారాన్ని చేరవేయడానికో వస్తూ ఉంటారు. అయితే దీని వల్ల మ్యాచ్ సమయం వృథా అవుతుందని గ్రహించిన బీసీసీ సరికొత్త రూల్స్ తీసుకొచ్చింది. ఇందులో భాగంగా మ్యాచ్ ప్లేయింగ్ కండిషన్స్‌లో మార్పులు చేసింది. బీసీసీఐ తాజాగా ఫ్రాంచైజీలకు పంపిన సమాచారం ప్రకారం...



మ్యాచ్ ప్రారంభానికి ముందు ఇచ్చిన టీమ్ షీట్‌లో చెప్పిన 16 మంది ఆటగాళ్లకు మాత్రమే అంటే 11మంది జట్టు సభ్యులు ఐదుగురు సబ్‌స్టిట్యూట్లకు మాత్రమే మైదానంతో సంబంధం ఉంటుంది. ఈ 16 మందిలో లేని మిగతా స్క్వాడ్ సభ్యులలు ఎవరూ కూడా ఆట జరుగుతున్న సమయంలో మైదానంలోకి అడుగు పెట్టడానికి లేదు. సాధారణంగా రిజర్వ్ ప్లేయర్లు డ్రింక్స్ లేదా సమాచారాన్ని తీసుకెళ్తుంటారు. కానీ కొత్త రూల్స్ ప్రకారం టీమ్ షీట్‌లో లేని ఆటగాళ్లు డ్రింక్స్, బ్యాట్లు లేదా ఎలాంటి సందేశాలు పట్టుకొని రావడానికి లేదు. మ్యాచ్ జరుగుతున్న టైంలో కేవలం ఐదుగురు సబ్‌స్టిట్యూట్ ఆటగాళ్లు మాత్రమే మైదానం చుట్టూ తిరగడానికి అనుమతి ఉంటుంది. మిగిలిన వారు కచ్చితంగా డగౌట్‌కే పరిమితం కావాలి. వారు బౌండరీ లైన్, ఎల్ఈడీ అడ్వర్టైజింగ్ బోర్డుల మధ్య తిరగడానికి లేదు. మైదానం లోపల లేదా బౌండరీ పరిసరాల్లో ఉండే సబ్‌స్టిట్యూట్ ఆటగాళ్లు కచ్చితంగా టీమ్ ట్రైనింగ్ బిబ్స్ ధరించాలి. ఇది వారి ఆడుతున్న ఆటగాళ్ల నుంచి వేరుగా గుర్తించడానికి సహాయపడుతుంది. ఈ కొత్త మార్పులు ఇప్పటికే ఉన్న మ్యాచ్ ప్లేయింగ్ కండిషన్స్‌లోని క్లాజ్ 11.5.2, 24. 1.4లకు అదనంగా చేర్చారు. క్లాజ్ 11.5.2 ప్రకారం వికెట్ పడినప్పుడు లేదా బౌండరీ వద్ద మాత్రమే సమయం వృథా కాకుండా డ్రింక్స్ అందించాలి. అంపైర్ల అనుమతి లేకుండా కూల్స్ డ్రింక్స్ మైదానంలోకి తీసుకురాకూడదు. క్లాజ్ 24.1.4 ప్రకారం మ్యాచ్‌లో ఆడని ఆటగాళ్లు మైదాన ప్రాంతంలో ఉన్నప్పుడు తప్పనిసరిగా బిబ్స్ ధరించాలని స్పష్టం చేస్తుంది. ఈ రూల్ వల్ల జట్ల వ్యూహాలై ప్రభావం పడే అవకాశం ఉంది. ముఖ్యంగా క్లిష్ట సమయంలో డగౌట్ నుంచి ఆటగాళ్లు సందేశాలు పంపడం ఇప్పుడు కొంత కష్టతరం కావచ్చు. కేవలం నిర్ణీత 16 మంది ద్వారానే కమ్యూనికేషన్ జరగాల్సి ఉంటుంది. ఇప్పటికే ఈ ఆదేశాలను ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ అన్ని ఫ్రాంచైజీలకు చేరవేసింది.

# డేవిడ్ మిల్లర్‌కు అండగా సునీల్ గవాస్కర్



ఢిల్లీ క్యాపిటల్స్ స్టార్ బ్యాటర్ డేవిడ్ మిల్లర్‌కు భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ అండగా నిలిచారు. మ్యాచ్ గెలిపించాలనే అతని ఉద్దేశాన్ని తప్పుబట్టలేమని సన్నీ అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా గుజరాత్ టైటాన్స్‌తో బుధవారం ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ ఒక్క పరుగు తేడాతో ఓటమిపాలైన సంగతి తెలిసిందే. ఢిల్లీ విజయానికి చివరి రెండు బంతుల్లో రెండు పరుగులు అవసరం కాగా.. ఐదో బంతిని లెగ్ సైడ్‌కు ఆడిన డేవిడ్ మిల్లర్ సింగిల్‌కు నిరాకరించాడు. దాంతో నాన్ స్ట్రైకర్ కుల్దీప్ యాదవ్ క్రీజు వరకు వచ్చి వెనక్కి వెళ్లిపోయాడు. ఆఖరి బంతిని మిల్లర్ కనెక్ట్ చేయలేకపోవడంతో సింగిల్‌కు ప్రయత్నించిన కుల్దీప్ యాదవ్ రనౌట్ అయ్యాడు. దాంతో గెలవాల్సిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ ఒక్క పరుగు తేడాతో ఓటమిపాలైంది. డేవిడ్ మిల్లర్ చేసిన తప్పిదం కారణంగానే ఢిల్లీ క్యాపిటల్స్ ఓటమిపాలైందని అతనిపై ఫ్యాన్స్ మండిపడ్డారు. మిల్లర్ ఫిక్సింగ్‌కు పాల్పడ్డాడని కూడా ఆరోపించారు. మిల్లర్ ఆ సింగిల్ తీసి ఉంటే మ్యాచ్ డ్రా అయ్యేదని, ఆ తర్వాత కుల్దీప్ అయినా సూపర్ ఓవర్‌కు దారి తీసేదని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు.ఈ మ్యాచ్‌లో డేవిడ్ మిల్లర్ గాయంతోనే ఆడి 20 బంతుల్లో 41 పరుగులతో అజేయంగా నిలిచి ఢిల్లీ క్యాపిటల్స్‌ను గెలుపు అంచులకు చేర్చినప్పటికీ, చివరి అడుగులో తడబడ్డాడు. అయితే మిల్లర్‌పై వస్తున్న విమర్శలను సునీల్ గవాస్కర్ తప్పుబట్టారు. సూపర్ ఫామ్‌లో ఉన్న మిల్లర్.. మ్యాచ్‌ను తానే పూర్తి చేయగలనని నమ్మాడని గవాస్కర్ అభిప్రాయపడ్డారు. మిల్లర్ ఉద్దేశాన్ని తప్పుబట్టలేమని పేర్కొన్నారు. అధికారిక బ్రాడ్‌కాస్టర్ జియో హాట్‌స్టార్ షోలో మాట్లాడుతూ.. మిల్లర్‌కు అండగా నిలిచారు.'డేవిడ్ మిల్లర్ తన సామర్థ్యాన్ని నమ్మాడు. అతను అద్భుతంగా బంతిని హిట్ చేశాడు. మ్యాచ్‌ను ముగించగలనని అనుకున్నాడు. అతని ఉద్దేశాన్ని మనం తప్పుపట్టలేం. సిద్ధ్ కృష్ణ సరైన ఎత్తులో అద్భుతమైన స్లో బౌన్సర్‌ను వేయడంతో బంతిని కనెక్ట్ చేయడం కష్టమైంది. ఒత్తిడిలో ఇలా జరగడం సర్వ సాధారణం.'అని గవాస్కర్ అభిప్రాయపడ్డాడు. గేమ్ అవేర్‌నెస్ ఎంత ముఖ్యమో వివరించిన గవాస్కర్.. 1986లో ఆస్ట్రేలియాతో జరిగిన టై టెస్ట్‌ను గుర్తు చేసుకున్నారు. ఆ మ్యాచ్‌లో రవిశాస్త్రి కీలక సమయంలో సింగిల్ తీసి స్కోరును సమం చేశాడని చెప్పారు. 'ఇక్కడే గేమ్ అవేర్‌నెస్ చాలా కీలకం అవుతుంది. 1986లో ఆస్ట్రేలియాతో జరిగిన ఆ టై టెస్ట్‌లో రవిశాస్త్రి సరైన సమయంలో సింగిల్ తీసి స్కోర్‌లను సమం చేసిన తీరు నాకు గుర్తుకు వస్తుంది' అని వ్యాఖ్యానించారు.ప్రస్తుత మ్యాచ్ విషయంలో.. మిల్లర్ సింగిల్ తీసి మ్యాచ్‌ను టై చేయాల్సింది. ఆ తర్వాత కుల్దీప్ యాదవ్ సింగిల్ తీసి మ్యాచ్ గెలిపించేవాడు. క్రీజులోకి రాగానే కుల్దీప్ యాదవ్ చేసింది ఇదే. క్విక్ సింగిల్ తీసి మిల్లర్‌కు స్ట్రైక్ ఇచ్చాడు. కుల్దీప్‌పై మిల్లర్ కాస్త నమ్మకం ఉంచాల్సింది.' అని గవాస్కర్ అభిప్రాయపడ్డారు.

# తప్పుడు బంతితో అతన్ని డకౌట్ చేశా

## గుజరాత్ టైటాన్స్ స్పిన్ సెన్సేషన్ రషీద్ ఖాన్

గుజరాత్ టైటాన్స్ స్పిన్ సెన్సేషన్, అఫ్గాన్ స్పిన్నర్ రషీద్ ఖాన్ తిరిగి ఫామ్ అందుకున్నాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో బుధవారం జరిగిన మ్యాచ్‌లో రషీద్ ఖాన్(3/17) వికెట్లతో గుజరాత్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్ విన్నర్, ఇన్ ఫామ్ బ్యాటర్ సమీర్ రిజ్వీతో పాటు నితీష్ రాణా, కెప్టెన్ అక్షర్ పటేల్‌లను రషీద్ తన స్పిన్‌తో బోల్తా కొట్టించి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.సమీర్ రిజ్వీని క్లీన్ బౌల్డ్ చేసిన విధానం ఈ మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది. సుదీర్ఘ విరామం తర్వాత మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన కనబర్చడంపై రషీద్ ఖాన్ సంతోషం వ్యక్తం చేశాడు. సమీర్ రిజ్వీని రాంగ్ డెలివరీతో బోల్తా కొట్టించానని చెప్పిన రషీద్.. అక్షర్ పటేల్ వికెట్ కోసం ముందే ప్లాన్ చేశానని వెల్లడించాడు.'ఈ మ్యాచ్ సాగిన విధానం చాలా సంతోషాన్నిచ్చింది. ఈ ఉత్కంఠ పోరులో గెలవడం మరింత ఆనందాన్ని ఇచ్చింది. ఈ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు నాకు చాలా ప్రత్యేకం. గత 7-8 నెలల విరామం తర్వాత రీఎంట్రీ ఇవ్వడం, మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన చేయడం సంతోషంగా ఉంది. ప్రస్తుతం నా శరీరం బాగా సహకరిస్తోంది. నా ఆత్మవిశ్వాసం కూడా రెట్టింపు అయ్యింది. సరైన ప్రదేశాల్లో బంతులు వేస్తూ రెండు వైపులా స్పిన్ చేయడానికి ప్రయత్నిస్తున్నాను.ఈ మ్యాచ్‌లో నా బెస్ట్ వికెట్ సమీర్ రిజ్వీని ఔట్ చేయడమే. చాలా రోజుల తర్వాత నాకు ఇలాంటి వికెట్ దక్కింది. ఒక లెగ్ స్పిన్నర్‌గా.. రాంగ్ డెలివరీ(గూగ్లీ)తో బ్యాటర్‌ను బోల్తా కొట్టించి వికెట్ తీయడం అనేది ఎప్పుడూ గొప్ప అనుభూతే. ఇది నాకు ఎంతో ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది.అక్షర్ పటేల్ వికెట్ కోసం ప్రాక్టీస్‌లోనే ప్లాన్ చేశాను. నేను ఆఖరి ఓవర్ వేస్తున్నప్పుడు అక్షర్ పటేల్ క్రీజులో ఉంటే.. రిస్క్ తీసుకోవాలనుకున్నాను. అతను బౌండరీ బాదినా.. వికెట్ తీయడమే ముఖ్యమని భావించాను. సరైన లైన్ అండ్ లెంగ్త్‌లో బంతిని





వేయడంతో అతని వికెట్ దక్కింది. ఇది అత్యంత ఉత్కంఠభరితమైన మ్యాచ్‌ల్లో ఒకటి. గత నాలుగైదు ఏళ్లుగా గుజరాత్ టైటాన్స్ జట్టు ఇలాంటి క్లోజ్ గేమ్స్‌లో భాగమవుతూనే ఉంది. దాంతో చివర్లో భావోద్వేగాలను అదుపు చేసుకోగలిగాం. ప్రతి బంతిపై ఏకాగ్రత పెట్టడం, మన వంతు వంద శాతం కష్టపడటం, బ్యాటర్ కొట్టడానికి కష్టమయ్యే బంతులు వేయడంపైనే మేం దృష్టి పెట్టాం. చివరికి విజయం సాధించినందుకు చాలా సంతోషంగా ఉంది.'అని రషీద్ ఖాన్ చెప్పుకొచ్చాడు. సాధారణంగా లెగ్ స్పిన్నర్ వేసే బంతి పిచ్ పైన పడిన తర్వాత కుడి చేతి వాటం బ్యాటర్‌కు దూరంగా అంటే లెగ్ సైడ్ నుంచి ఆఫ్ సైడ్ వైపు వెళ్తుంది. అలాకాకుండా బంతి ఆఫ్ సైడ్ పడి లోపలికి వస్తే రాంగ్ డెలివరీ అంటారు. లెగ్ స్పిన్నర్ తన యాక్షన్‌ను మార్చకుండానే.. బంతిని వేసేటప్పుడు చేతిని తిప్పే విధానాన్ని స్వల్పంగా మారుస్తాడు. దీనివల్ల బంతి పిచ్ పైన పడిన తర్వాత బ్యాటర్‌కు దూరంగా వెళ్లకుండా.. లోపలికి అంటే ఆఫ్ సైడ్ నుంచి లెగ్ సైడ్ వైపు వస్తుంది. దీన్నే గూగ్లీ అంటారు. బ్యాటర్ ఆ బంతిని సాధారణ లెగ్ స్పిన్ అనుకుని ఆడబోతాడు. కానీ అది అనూహ్యంగా లోపలికి రావడంతో క్లీన్ బౌల్డ్ అవ్వడం లేదా ఎల్బీడబ్ల్యూ అయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది. సమీర్ రిజ్వీ కూడా ఇలానే పొరబడి క్లీన్ బౌల్డ్ అయ్యాడు. గత రెండు మ్యాచ్‌ల్లో సమీర్ రిజ్వీ ఢిల్లీ క్యాపిటల్స్ విజయంలో కీలక పాత్ర పోషించి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన సంగతి తెలిసిందే.

.......

Edited, Published and Owned by Baddala LaKshmi Narayana, and Printed at BADDAL Publications, #B.No.28/07, R.G.K. Apartments, Bellary Road, Kurnool - 518 003. A.P.
Editor Baddala Lakshmi Narayana, Redg. No. APTEL/2011/40367. chattamnews@gmail.com. baddalpublications@gmail.com. Cell: 916000 3999 / 4999 / 5999